నల్లగొండ వార్త
నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి
బుధవారం 22, నవంబర్ 2023 16 పేజీలు







# కళ్ల ముందే కనిపిస్తున్న అభివృద్ధి

- తీరిన నీటి సమస్య
- అధికారంలోకి రాగానే పెండింగ్ సమస్యలు పూర్తి చేస్తా
- న్యాయం వైపు నిలబడాలి
- టూరిస్టు సర్కిల్‌గా తీర్చిదిద్దేందుకు కృషి
- ప్రజా ఆశీర్వాద సభలో ముఖ్యమంత్రి కెసిఆర్

ప్రభాతవార్త, సూర్యాపేట : దశాబ్ద కాలంలో ఎన్నో అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి అమలు చేశామని కళ్ల ముందే అభివృద్ధి కనిపిస్తున్నా కాంగ్రెస్, బిజెపి నాయకులు చేస్తున్న అసత్య ప్రచారాన్ని తిప్పి కొట్టాలని తిరిగి బిఆర్ఎస్‌కు పట్టం కట్టాలని ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు అన్నారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలో మంగళవారం జరిగిన ప్రజా ఆశీర్వాద సభలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ హయాంలో సూర్యాపేట, తుంగతుర్తి నియోజకవర్గాల్లో ప్రజలు తాగు, సాగు నీటి సమస్యతో నానా అవస్థలు పడ్డారని తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డ తరువాత సమస్యలన్నీ పరిష్కరించుకున్నామన్నారు. సూర్యాపేట, తుంగతుర్తి నియోజకవర్గాల్లో 2.15 లక్షల ఎకరాలకు సాగు నీరు అందుతున్న విషయాన్ని ముఖ్యమంత్రి గుర్తు చేశారు.

2లో..





## లింగ బసవేశ్వర స్వామి
# సెంటిమెంట్

- నేతలు పూజలు ఇక్కడ నుండే షురూ..
- మాధవరెడ్డి నుంచి అనవాయితీ..
- పూజ ఫలితం ఎవ్వరికి దక్కేనో

16లో...

## పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్
# పారదర్శకంగా జరగాలి




16లో...

## యథేచ్ఛగా మట్టి
# దందా





- ముదుపుల మత్తులో మైనింగ్, రెవెన్యూ,పోలీసుశాఖ అధికారులు
- ప్రభుత్వ ఆధాయానికి లక్షలలో గండి
- దుమ్ము దూళితో పంటపొలాలకు నష్టం కలుగుతుందని రైతుల ఆవేదనలు
- ప్రభుత్వ ఆస్తులను కాపాడి, మట్టిమాఫియాను అడ్డుకునే వారే లేరా..

2లో..

పెద్దఅడిశర్లపల్లి, ప్రభాతవార్త : ముడుపుల మత్తులో మైనింగ్, రెవెన్యూ, పోలీసుశాఖ అధికారులు విధులను మరిచి వ్యవహరిస్తున్నారని మండలంలోని ప్రజలు విమర్శిస్తున్నారు, దుమ్ముదూళితో పంట పొలాలు దెబ్బతింటున్నాయని ఉమ్మడి మండలంలోని రైతులు తమ ఆవేదనలు వ్యక్తం చేస్తున్నారు. అధికారులకు ప్రజలు సమాచారాలు అందించిన పట్టించుకోక పోవడంతో ప్రజలకు అధికారులపై నమ్మకం సన్నగిల్లిపోతుంది.

## ఎన్నికలు సక్రమంగా జరిగే విధంగా
# కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలి
### రాష్ట్ర ఎన్నికల అధికారి వికాస్ రాజ్




భువనగిరి ప్రభాతవార్త: రాష్ట్ర శాసనసభ ఎన్నికలు సక్రమంగా జరిగే విధంగా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ అన్నారు. మంగళవారం ఆయన జాయింట్ ప్రధాన ఎన్నికల అధికారి సర్ఫరాజ్ అహ్మద్, రాష్ట్ర స్థాయి అధికారులతో కలిసి రాష్ట్ర శాసనసభకు జరగబోయే సాధారణ ఎన్నికల ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు.

16వ పేజీలో...

# కళ్ల ముందే కనిపిస్తున్న అభివృద్ధి

మొదటి పేజీ తరువాయి



డ్రైపోర్టును ఏర్పాటు చేస్తామని, పారిశ్రామికంగా అభివృద్ధి చేసేందుకు నర్సాయపేటను టూరిస్టు సెంటర్‌గా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఇప్పటికే ఐటి హబ్ ఏర్పాటుతో నిరుద్యోగ యువతకు ఉపాధి కలిగిందని, అధికారంలోకి రాగానే ఐటి టవర్‌ల నిర్మాణం కూడా చేపట్టనున్నట్లు కెసిఆర్ పేర్కొన్నారు. సూర్యాపేటలో ఇంటిగ్రేటెడ్ మార్కెట్ యార్డు, కలెక్టర్, జిల్లా పోలీస్ కార్యాలయ భవనాలు నిర్మించుకున్నామన్నారు. సూర్యాపేట జిల్లా కూడా బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే ఏర్పాటు చేసుకున్నామన్నారు. సద్దుల చెరువును మినీ ట్యాంక్‌బండ్‌గా రూపుదిద్దుకోగలిగామన్నారు. తిరిగి అధికారంలోకి వస్తే సూర్యాపేట నియోజకవర్గంతో పాటు జిల్లాను కూడా మరింత అభివృద్ధి చేస్తామన్నారు. పెండింగ్ సమస్యలను పరిష్కరిస్తామన్నారు. సూర్యాపేటలో రూపాయికి నల్లా కనెక్షన్ ఇచ్చిన విషయాన్ని గుర్తు చేశారు. ఒకప్పుడు ఆముదపు పంటలు మాత్రమే ఉమ్మడి నల్లగొండ జిల్లాలో కనిపించేవని, గత పదేళ్లలో సాగు నీటి సౌకర్యం కలగడంతో బీడు భూములకు మహర్ధశ కలిగి కాలువలు జలకళను సంతరించుకుని భూములు సస్యశ్యామలం అయ్యాయన్నారు. ఏటా రెండు పంటలు రైతులు పండించుకుని ఎంతో సంతోషంగా ఉంటున్నారన్నారు. ధాన్యం దిగుబడి పెరిగిందన్నారు. అంతే కాకుండా పదేళ్లలో గ్రామాలు గణనీయమైన అభివృద్ధి సాధించాయన్నారు. సీసీ రోడ్లు, స్మశానవాటికలు, సెగ్రిగేషన్ షెడ్లు, పల్లె ప్రకృతి వనాలు, క్రీడా ప్రాంగణాలు, నర్సరీలు, చెరువుల మరమ్మత్తులు, మిషన్ భగీరథతో గోదావరి నీటిని గ్రామాలకు రప్పించామన్నారు. కాళేశ్వరం నీరు ముందుగా సూర్యాపేటకు రప్పించిన విషయాన్ని ముఖ్యమంత్రి గుర్తు చేశారు. డబ్బు, మద్యంతో ముందుకొస్తూ ఓటర్లను ప్రలోభ పెట్టేందుకు ముందుకొస్తూ పోటీ చేస్తున్న అభ్యర్థులను ఓడించాలన్నారు. వ్యవసాయ మోటార్లకు మీటర్లు పెట్టే ప్రసక్తే లేదని ఈ విషయంలో రైతుల పక్షాన నిలబడతామన్నారు. గురుకుల పాఠశాలలను ఏర్పాటు చేయడంతో పాటు ఇంటర్మీడియెట్ వరకు అప్‌గ్రేడ్ కూడా చేశామన్నారు. దశాబ్దాల తరబడి సూర్యాపేట ప్రజలకు మూసీ మురుగు నీరును తాగించిన పార్టీ కాంగ్రెస్ అన్నారు. బిఆర్ఎస్ అధికారంలోకి వచ్చిన తరువాతే స్వచ్ఛమైన నీరు ప్రజలు తాగుతున్నారని జరగబోయే ఎన్నికల్లో తిరిగి బిఆర్ఎస్‌ను గెలిపించి మిగిలిపోయిన సమస్యలను పరిష్కరించుకోవాలన్నారు. డ్రైపోర్టులు, ఇండస్ట్రియల్ పార్కు, ఐటి హబ్‌ను సూర్యాపేటలో విస్తరించేందుకు కృషి చేస్తామని కెసిఆర్ హామీ ఇచ్చారు. బిఆర్ఎస్ అభ్యర్థి గుంతకండ్ల జగదీష్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో రాజ్యసభ సభ్యులు బడుగుల లింగయ్యయాదవ్, ఎమ్మెల్సీ, జిల్లా ఇంచార్జి తక్కెళ్లపల్లి రవీందర్‌రావు, జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ గుజ్జా దీపిక యుగంధర్‌రావు, ఎమ్మెల్సీ గోరేటి వెంకన్న, మధుసూదనాచారి, సూర్యాపేట మున్సిపల్ చైర్‌పర్సన్ పెరుమాళ్ల అన్నపూర్ణ, నాయకులు చెరుకు సుధాకర్, పూల రవీందర్, శంకరమ్మ, నిమ్మల శ్రీనివాస్‌గౌడ్, నర్సింహారెడ్డి, నంద్యాల దయాకర్‌రెడ్డి, పలువురు ఎంపిపిలు, జడ్పీటీసిలు, నాయకలు పాల్గొన్నారు. ఈ సభకు భారీగా జనాన్ని సమీకరించారు.


















# యథేచ్ఛగా మట్టి దందా



మొదటి పేజీ తరువాయి





నల్లగొండ జిల్లా పిఏపల్లి, గుడిపల్లి మండలంలో ఎలాంటి అనుమతులు లేకుండా కొంత మంది ప్రభుత్వ భూములలో, చెరువులు ,కుంటలలో, ఇరిగేషన్స్ భూములలో కెనాల్ వెంబడి, రైతుల పొలాలలో ఉన్న మట్టిని అక్రమంగా తరలిస్తుండగా రైతులు వేసిన పంటలు, గ్రామాలలోని రోడ్లు దెబ్బ తినడంతో పాటు ప్రమాదాలు జరుగుతున్నాయని మండలంలోని ప్రజలు ఆవేదనల వ్యక్తం చేస్తున్నారు,గుడిపల్లి మండల కేంద్రాన్నికి చెందిన రైతు తమ 10ఎకరాలలోని బత్తాయి తోట ప్రక్కనగా రాత్రి,పగలు ట్రిప్పర్‌లు తిరగడంతో దుమ్ము దూళితో పంటపొలాలకు నష్టం కలుగుతుందని రోడ్డుపైన ముళ్లు కంపవేసి అడ్డుకున్న సంఘటన సోమవారం నాడు చోటుచేసుకుంది. మండలంలో మట్టి మాఫియా జోరుగా ఘనపురం,రాంపురం పిఏపల్లి, మేడారం, అజ్మాపురం, గుడిపల్లి గ్రామాలలోని ప్రభుత్వ భూములకు సంబందించిన చెరువులు,కుంటల,గుట్టల నుంచి తీసుకవచ్చిన నల్లరేగడి మట్టిని చుట్టు ప్రక్కల ఉన్న రైతుల పొలాలలో దంపులుగా పోసుకొని నిల్వ చేసుకుంటున్నారు, కోదాడ-జడ్చర్ల ప్రధాన రహదారిపైన ఉన్న మండలాలు పిఏపల్లి,కొండమల్లేపల్లి,చింతపల్లి,పెద్దావూర, మిర్యాలగూడెం,హైద్రాబాద్ వంటి దూరప్రాంతాలలోని ఇటుకబట్టీలకు అధిక ధరలకు అమ్ముకుంటున్నారు,మండలంలో జోరుగా మట్టి మాఫియా రోజురోజుకు రెచ్చిపోతోంది. మండలంలోని ఘనపురం గ్రామశివార్లులో ఉన్న విలువైన గుట్టలు మాఫియా చేతుల్లో కరిగిపోతున్నాయి. గ్రామలలోని ప్రభుత్వ భూములలో అక్రమంగా మట్టి దందా జోరుగా కొనసాగుతున్న అధికారులు మాత్రం తమకేమీ పట్టింపు లేనట్టు చోద్యం చూస్తు వ్యహరిస్తున్నారని ప్రజలు తమ ఆవేదనను వ్యక్తం చేస్తున్నారు. అధికారులు తగు చర్యలు తీసుకొని అక్రమ మట్టి తవ్వకాలు నిలువరించి ప్రభుత్వ భూములను కాపాడాలని ప్రజలు కోరుతున్నారు. మండలంలోని ప్రభుత్వ భూములు,అసైన్డ్ భూములు గుట్టలు,చెరువులు,కుంటలు సైతం వదలకుండా సంవత్సరాల తరబడి అక్రమంగా మట్టి దందా యధేశ్చకంగా కొనసాగుతుంది. అక్రమ దందా మూడు పువ్వులు ఆరు కాయలుగా విరజల్లుతుంది. అనుమతిలేని ప్రభుత్వ స్థలాల నుంచి,రైతుల పొలాల నుండి అక్రమంగా తవ్విన మట్టిని సమీపంలోని వెంచర్లకు,ఇటుక బట్టిలకు,నూతన మిల్లుకు ట్రిప్పర్‌ల సహాయంతో తరలిస్తూ అక్రమార్కులు లక్షల రూపాయల సొమ్ము చేసుకుంటున్నారు. ట్రిప్పర్ మట్టిని సూమరుగా రూ,10000 నుంచి రూ15000లు తీసుకుని వెంచర్లకు, ఇటుకబట్టీల నిర్వాహకులకు రోడ్లుల నిర్మాణాలకు అమ్ముకుంటున్నారు. రాత్రి,పగలు మట్టి మాఫియా కొనసాగడంతో గ్రామ నుంచి వెళ్లే ప్రధాన రహదారి రోడ్డులు పూర్తిగా గుంతల మయంగా మారుతున్నాయి.పిఏపల్లి,గుడిపల్లి మండల కేంద్రంలలోని తహశీల్ధార్ కార్యలయల ముందు నుంచి 15 రోజులుగా కొనసాగుతున్న పట్టించుకునే నాథుడు లేడు, ఇట్టి విషయం అధికారులకు తెలిసిన పట్టించుకోకపోవడంతో అధికారుల అండదండలతో మట్టి మాఫియా కొనసాగుతుందని ప్రజల నుంచి ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. తహసీల్దార్ కార్యాలయల ముందు నుంచి కొనసాగుతున్న అధికార యంత్రాంగం పట్టించుకోక పోవడంతో మట్టి మాఫియా మండలంలో ఇష్టానూరాజ్యంగా కొనసాగించుకుంటు ప్రభుత్వ ఆదాయన్నికి గండి కొట్టి లక్షల రూపాయలు అక్రమార్కులు సొమ్ము చేసుకుంటున్నారు,ఇప్పటికైనా సంబందించిన మైనింగ్, రెవెన్యూ,ఇరిగేషన్ అధికారులు స్పందించి అక్రమ తవ్వకాలను నిలుపుదల చేసి ప్రభుత్వ ఆదాయానికి నష్టం కలిగించే వారిపై చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు,

## బత్తాయి తోట దెబ్బతింటుదని ట్రిప్పర్‌ను అడ్డుకున్న రైతు:సామ రాంరెడ్డి



గుడిపల్లి మండలంలోని చెరువుకుంట నుంచి అక్రమంగా మట్టి తలిస్తుండడంతో మట్టి రోడ్డు ప్రక్కనే ్న ఉన్న రైతు సామ రాంరెడ్డి బత్తాయి తోటకు మరియు చుట్టుప్రక్కల ఉన్న మిగత రైతుల దొండ పందిరలకు కూడ దుమ్మదూళ్లి చేరడం వలన పంటలు దెబ్బతింటున్నాయని సోమవారం నాడు రైతు ట్రిప్పర్ ముందు ముళ్లుకంప వేసి అడ్డుకున్నాడు,ఎలాంటి అనుమతులు లేకుండా మట్టిని తరలిస్తున్న సంబందించిన వ్యక్తులపై అధికారులు చట్టపరమైన చర్యలు తీసుకోని రైతులకు న్యాయం చేయాలని తమ ఆవేదనలు వ్యక్తం చేశారు, –

# ప్రలోభాలకు లొంగకుండా నిజాయితీగా ఓటు వేయండి

– న్యాయం, ధర్మం వైపు నిలబడండి

– కోమటిరెడ్డి లక్ష్మి రాజగోపాల్‌రెడ్డి

మునుగోడు నవంబర్ 21 ప్రభాతవార్త

మునుగోడు మండలంలోని రత్తిపల్లి, గంగోరిగూడెం, జమస్తాన్‌పల్లి, గుండ్లోరిగూడెంలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి సతీమణి కోమటిరెడ్డి లక్ష్మితోపాటు కోడలు తరుణ్యారెడ్డి, జడ్పిటిసి నారబోయిన స్వరూపరాణి మంగళవారం ఎన్నికల ప్రచారం నిర్వహించి గ్రామాల్లో గడప గడపకుతిరుగుతూ కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీ పథకాలను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా కోమటిరెడ్డి లక్ష్మి రాజగోపాల్‌రెడ్డి మాట్లాడుతూ మునుగోడు ను దత్తత తీసుకుంటున్నామని చెపి ్ప ఉప ఎన్నికల్లో హామీ ఇచ్చి బిఆర్ఎస్ నాయకులు మోసం చేశారన్నారు. రాజ గోపాల్‌రెడ్డి ఎలాంటివారో మునుగోడుకే కాదు తెలంగాణ రాష్ట్ర ప్రజలందరికి తెలుసన్నారు. ఎక్కడ ఉన్నా న్యాయం, ధర్మం అభివృద్ధి కోసం పోరాడి మరో సారి మీ వద్దకు వచ్చిన రాజగోపాల్‌రెడ్డిని ఆదరించి మునుగోడు అభివృద్ధికి బాటలు వేసుకోవాలన్నారు. కుటుంబం కంటే నియోజకవర్గ ప్రజల కోసం తపించే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డిని గెలిపించుకోవలసిన అవసరం ఈ ప్రాంత ఓటర్లకు ఉందన్నారు. తెలంగాణ



మొత్తం బిఆర్ఎస్ పాలనలో దోపిడీలకు నిలయంగా మారిందని, నిరుద్యోగులకు ఉద్యోగాలు లేవు, పేదలకు రేషన్‌కార్డులు ఇచ్చే దిక్కే లేకుండా పోయిందన్నారు. అన్ని వర్గాల సంక్షేమం కోసం కాంగ్రెస్‌పార్టీ ఆలోచించి ఆరు గ్యారంటీల అభివృద్ధి పథకాలను తీసుకొచ్చిందని ఓటర్లు ఆలోచించి హస్తం గుర్తుపై ఓటు వేసి కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డిని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బీమనపల్లి సైదులు, సీనియర్ నాయకులు పోలగాని సత య్యం, మాదగోని

# చంద్రబాబు నాయుడుకు ఏపీ హైకోర్టు రెగ్యులర్ బెయిల్ మంజూరు పట్ల హర్షం వ్యక్తం చేసిన వేమూరి

మునగాల ప్రభాతవార్త:

ఏపీ నైపుణ్యాభివృద్ధి సంస్థ కేసులో బ్యాంకు ఖాతాలకు నిధులు మళ్లించారని ఏపీ మాజీ సీఎం తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడుపై కేసు నమోదు చేసి 370 కోట్ల నిధులను షెల్ కంపెనీలకు మళ్లించి అక్రమాలకు పాల్పడ్డారని కేసు నమోదు చేసి 22 నెలల తర్వాత ఆయనను నిందితుడిగా చేర్చి రిమాండ్ విధించి 53 రోజులు జైల్లో ఉంచి రాజకీయంగా లబ్ధిపొందాలలని చేసిన ప్రయత్నం బెడిసి కొట్టిందని మండల పరిధిలోని నరసింహాపురం గ్రామానికి చెందిన సామాజిక ఉద్యమకారులు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు వేమూరి సత్యనారాయణ మండల కేంద్రలంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అన్నారు. ఈ సందర్భంగా సత్యనారాయణ మాట్లాడుతూ.. చంద్రబాబు నాయుడు అరెస్టు అయిన సందర్భం నుంచి రెండు తెలుగు రాష్ట్రాల ప్రజలు పార్టీలకు రాజకీయాలకు అతీతంగా ఆయనకు మద్దతునిస్తూ, చంద్రబాబు నాయుడు ఎలాంటి తప్పు చేయరని కడిగిన ముత్యంలా బయటకు వస్తారని, ఎన్నో నిరసన దీక్షలు, పూజలు, ప్రార్ధనలు చేశారని, ప్రజలందరి దీవెనలతో భగవంతుడి ఆశీస్సులతో ఏపీ హైకోర్టు సిఐడి అధికారులు చంద్రబాబు నాయుడు తప్పు చేశారని నేటికీ ఎలాంటి ప్రాథమిక ఆధారాలు సేకరించలేకపోయిందని, నిధులు దుర్వినియోగం అయినట్లు ఎలాంటి ఆధారాలు లేవని తెదేపా ఖాతాలోకి నిధులు చేరాయినందుకు ఎలాంటి స్పష్టమైన ఆధారాలు సిఐడి వద్ద లేవని భావించి హైకోర్టు రెగ్యులర్ బెయిల్ మంజూరు చేయడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.

# కేఆర్ఆర్‌లో ఓరియంటేషన్ కార్యక్రమం

కోదాడ రూరల్ ప్రభాతవార్త:

కేఆర్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో లైబ్రరీ సెన్స్ డిపార్ట్మెంట్ లైబ్రరీ ఓరియంటేషన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ ఎం.నాగు మాట్లాడుతూ.. విద్యార్థులు సోషల్ మీడియాలో సమయాన్ని వృధా చేసుకోకుండా కళాశాలలో ఉన్న గ్రంధాలయానికి వెళ్లి పఠనా శక్తిని పెంపొందించుకోవాల్సిందిగా విద్యార్థులకు సూచించారు. కళాశాల గ్రంధాలయ అధ్యాపకులు మాతంగి, యాకోబు మాట్లాడుతూ.. విద్యార్థులకు గ్రంధాలయంలో అన్ని పోటీ పరీక్షల పుస్తకాలు అందుబాటులో ఉన్నాయని, వాటిని చదివి పోటీ పరీక్షల్లో విజయం సాధించాలని కోరారు. కళాశాల బైబ్రరీలో అందరూ మేధావుల కవుల, రాజనీతివేత్తల అద్భుతమైన గ్రంధాలు అందుబాటులో ఉన్నాయని వాటిని సద్వినియోగం చేసుకొని



రాణించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ ఎస్. రామారావు, అధ్యాపకులు వి.వెంకటేశ్వరరెడ్డి, నిర్మల, ఎస్ఎం.రఫీ, జి.ఎల్.ఎన్.రెడ్డి, రాంబాబు, విద్యార్థులు పాల్గొన్నారు.

# జిల్లా స్థాయి పోటీలకు ఎంపిక

చిట్యాల, నవంబర్ 21, ప్రభాతవార్త



జిల్లాస్థాయి హాకీ పోటీలకు చిట్యాలలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్ విద్యార్థి ఒర్సు జనార్ధన్ ఎంపికయ్యారు. ఈమేరకు నల్లగొండ పట్టణంలోని మేకల అభినవ్ స్టేడియంలో జరిగిన పోటీలలో జనార్ధన్ జిల్లాస్థాయి పోటీలకు ఎంపికైనాడు. ఈసందర్భంగా జనార్ధన్‌ను పాఠశాల డైరెక్టర్ శ్రీధర్, ప్రిన్సిపల్‌లు అభినందించారు.

# అయ్యప్ప స్వాములకు నిత్య అన్నదానం

అనంతగిరి ప్రభాతవార్త:



తెలంగాణ శబరిమలగా విరజిల్లుతున్న అనంతగిరి శ్రీ హరి హర పుత్ర అయ్యప్ప సన్నిధిలో సోమవారం నుండి 48 రోజుల పాటు భక్తులకు అందించే నిత్య అన్నదాన కార్యక్రమంలో భాగంగా మంగళవారం 30వ రోజు నిర్విఘ్నం కొనసాగింది. మంగళవారం దాతలుగా హైదరాబాద్ వాస్తవ్యులు కొండపల్లి రంగారావు, ధర్మపత్ని వాసంతిలు వ్యవహరించారు. సుమారుగా 130 మంది అయ్యప్పలు స్వామి అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో ఆలయ ట్రస్ట్ చైర్మన్ కొండపల్లి వాసు, వల్లాపురపు కాంతారవు, యరసాని రవి, డేగ హనుమంతు, మేకల వినయ్, కొత్తపల్లి సాయి, అయ్యప్ప స్వామి దీక్ష స్వాములు తదితరులు పాల్గొన్నారు.

# జైవీర్‌రెడ్డిని గెలిపించండి

కౌన్సిలర్ ఈర్ల రామకృష్ణ

పలువురు కాంగ్రెస్ పార్టీలో చేరిక



**నాగార్జునసాగర్, నవంబర్ 21, ప్రభాతవార్త:** కాంగ్రెస్ పార్టీ నాగార్జునసాగర్ నియోజకవర్గ అభ్యర్థి జైవీర్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని నందికొండ మున్సిపాలిటీ 9 వార్డు కౌన్సిలర్ ఈర్ల రామకృష్ణ అన్నారు. నాగార్జునసాగర్‌లో కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీ పథకాలకు ఆకర్షితులై మంగళవారం నందికొండ మున్సిపాలిటీ 9వ వార్డు ఈర్ల రామకృష్ణ, 6వ వార్డు కౌన్సిలర్ నాగరాణివిక్రమ్ ఆధ్వర్యంలో నిర్మల, జాని చుక్క సునంద, జానకిరెడ్డి, సువార్త, కారంపొడి శివకుమార్, మైలపల్లి రమణ, చిత్రం శ్యాం, బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి కుందూరు జైవీర్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో తుమ్మలపల్లి రంగారెడ్డి, శ్రీను, నియోజకవర్గ సీనియర్ నాయకులు కాంగ్రెస్ ముఖ్య నాయకులు, గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్యం పట్ల పోలీసులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి : ఎసిపి మొగిలయ్య

చౌటుప్పల్, నవంబర్ 21 ప్రభాతవార్త



పోలీసులు విధి నిర్వాహణలో ప్రజా రక్షణకై పాటుపడే పోలీసులు తమ ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని చౌటుప్పల్ ఎసిపి వై.మెగిలయ్య అన్నారు. రాచకొండ పోలీస్ కమిషనరేట్ సిపి డిఎస్.చౌహాన్ ఆదేశాల మేరకు చౌటుప్పల్ పోలీస్ స్టేషన్‌లో మంగళవారం ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న పోలీసు అధికారులు, సిబ్బందికి ప్రభుత్వ వైద్యులు కాటం రాజు, మనోహర్, సత్యనారాయణ, ఎండి.ఖలీల్, శ్రీనివాస్, పిళ్లై, వేణుగోపాల్, కె.పద్మావతి, గంగాధర్‌లు పాల్గొని వైద్య పరీక్షలను నిర్వహించారు. వైద్య పరీక్షలను నిర్వహించి ఆరోగ్యం పట్ల పలు సూచనలు, సలహాలు చేశారు. ఈ కార్యక్రమంలో పోలీస్ ఇన్స్‌పెక్టర్ దేవేందర్, ఎస్ఐలు యాదగిరి, ధనుంజయ్య, పోలీసు సిబ్బంది తదితరులున్నారు.

# అభివృద్ధి చేసే నాయకుడినే గెలిపించండి : సుర్వి వేణుగౌడ్

బీబీనగర్, నవంబర్ 21 ప్రభాతవార్త

బీబీనగర్ మండలం కొండమడుగు గ్రామంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి విజయాన్ని కాంక్షిస్తూ మంగళవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర ్భంగా మాజీ సర్పంచు సుర్వి వేణుగౌడ్ మాట్లాడుతూ నియోజకవర్గం అభివృద్ధి చెందాటంలే కాంగ్రెస్ గెలుపుతోనే సాధ్యమౌతుందన్నారు. అనిల్‌కుమార్‌రెడ్డి గెలుపు కోసం ప్రతి కార్యకర్త సైనికుల్లా పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పంజాల ఆంజనేయులుగౌడ్, ఉప సర్పంచు రంగా గోపాల్‌గౌడ్, చంద్రగాని కొండల్‌గౌడ్, ఎండి.అప్రోజ్ అలీ, అరిగె శ్రీధర్, ఉప్పలయ్య, తోట మహేష్ తదితరులున్నారు.



# ప్రలోభాలకు లొంగకుండా నిజాయితీగా ఓటు వేయండి

**– న్యాయం, ధర్మం వైపు నిలబడండి**

**– కోమటిరెడ్డి లక్ష్మి రాజగోపాల్‌రెడ్డి**

*మునుగోడు నవంబర్ 21 ప్రభాతవార్త*

మునుగోడు మండలంలోని రత్తిపల్లి, గంగోరిగూడెం, జమస్తాన్‌పల్లి, గుండ్లోరి గూడెంలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి సతీమణి కోమటిరెడ్డి లక్ష్మితోపాటు కోడలు తరుణ్యారెడ్డి,జడ్‌పిటిసి నారబోయిన స్వరూపరాణి మంగళవారం ఎన్నికల ప్రచారం నిర్వహించి గ్రామాల్లో గడప గడపకుతిరుగుతూ కాంగ్రెస్ పార్టీ ఆరుగ్యారంటీ పథకాలను ప్రజలకు వివరించారు.ఈ సందర్భంగా కోమటిరెడ్డి లక్ష్మి రాజగోపాల్‌రెడ్డి మాట్లాడుతూ మునుగోడు ను దత్తత తీసుకుంటున్నామని చెప్పి ఉప ఎన్నికల్లో హామీ ఇచ్చి బిఆర్ఎస్ నాయకులు మోసం చేశారన్నారు. రాజ గోపాల్‌రెడ్డి ఎలాంటివారో మునుగోడుకే కాదు తెలంగాణ రాష్ట్ర ప్రజలందరికి తెలుసన్నారు. ఎక్కడ ఉన్నా న్యాయం,ధర్మం అభివృద్ధి కోసం పోరాడి మరో సారి మీ వద్దకు వచ్చిన రాజగోపాల్‌రెడ్డిని ఆదరించి మునుగోడు అభివృద్ధికి బాటలు వేసుకోవాలన్నారు.కుటుంబం కంటే నియోజకవర్గ ప్రజల కోసం తపించే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డిని గెలిపించు కోవలసిన అవసరం ఈ ప్రాంత ఓటర్లకు ఉందన్నారు.తెలంగాణ మొత్తం



బిఆర్ఎస్ పాలనలో దోపిడీలకు నిలయంగా మారిందని, నిరుద్యోగులకు ఉద్యోగాలు లేవు, పేదలకు రేషన్‌కార్డులు ఇచ్చే దిక్కే లేకుండా పోయిందన్నారు. అన్ని వర్గాల సంక్షేమం కోసం కాంగ్రెస్‌పార్టీ ఆలోచించి ఆరు గ్యారంటీల అభివృద్ధి పథకాలను తీసుకొచ్చిందని ఓటర్లు ఆలోచించి హస్తం గుర్తుపై ఓటు వేసి కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డిని గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బీమనపల్లి సైదులు, సీనియర్ నాయకులు పోలగాని సత్యం, మాదగోని రాజేష్‌గౌడ్,పాపిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# బొల్లం మల్లన్న నీ హస్తపు రేఖలు కోదాడను మార్చేసింది

**–అనంతగిరి మండల ఎస్టీ సెల్ అధ్యక్షుడు**

**గుగులోతు శ్రీనివాస్ నాయక్**

*అనంతగిరి ప్రభాతవార్త:*

కోదాడ నియోజకవర్గాన్ని ఎవరు ఊహించని విధంగా అభివృద్ధి చేసి చూపించిన ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్, మల్లన్న గెలుపు మరో మారు ఖాయమని అనంతగిరి మండల ఎస్టీ సెల్ అధ్యక్షుడు గుగులోతు శ్రీనివాస్ నాయక్ ధీమా వ్యక్తం చేశారు. పేదింటి నుండి అనుకునే స్వభావం, అన్నదమ్ముల్లాగా కలిసి ఉండే గుణం, నేనున్నానంటూ ఆప్పుడై ముందకొచ్చిన నిస్వార్థశైలి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బొల్లం మల్లయ్య యాదవ్ అని కొనియాడారు. మునుపెన్నడు చేయని అభివృద్ధి, బొల్లం మల్లయ్య యాదవ్ హస్తపు రేఖలు కోదాడను మార్చేసిందని అన్నారు. ఆనాడు ఎట్లా ఉండే కోదాడ, ఈనాడు ఎట్లా ఉంది కోదాడ, కోదాడ నియోజకవర్గం అభివృద్ధి చేసిన ఘనత మల్లం యాదవ్‌కే దక్కిందని కొనియాడారు. కేసీఆర్ అడుగుజాడల్లో నిలుస్తూ కోదాడకు వంద పడకల ఆసుపత్రిని తెచ్చిన ఘనత దక్కిందని అన్నారు. అసెంబ్లీలో కోదాడ నియోజకవర్గం అభివృద్ధి కొరకు గళ్ళంమెత్తి బిటీ రోడ్లు, సిసి రోడ్లు, డ్రైనేజీ కాలువలు, తండాలను, గ్రామాలను అభివృద్ధి కొరకై పాటుపడిన వ్యక్తి బొల్లం మల్లయ్య యాదవ్ అని అన్నారు. అలాంటి వ్యక్తిని మరోసారి గెలిపించి, అసెంబ్లీకి పంపాలని కోదాడ నియోజకవర్గ ప్రజలను కోరారు. కాంగ్రెస్ పార్టీకి ఓటు వేస్తే గెలిచిన తరువాత బెంగళూరు, గోవాలో పదవి కాలం అనుభవిస్తారు. ప్రజలను పట్టించుకోరు, కావున నియోజకవర్గ ప్రజలు తమ అమూల్యమైన ఓటును మన కంటి ముందు ఉండే అభ్యర్థి బొల్లం మల్లయ్య యాదవ్ కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించగలరని ప్రజలను కోరారు.

# ప్రభుత్వ విద్యారంగాన్ని పరిరక్షించుకోవాలి

*కోదాడ రూరల్ ప్రభాతవార్త:*

ప్రభుత్వం ఉద్యోగ ఉపాధ్యాయులకు పెండింగ్‌లో ఉన్న మూడు డిఏలను, మెడికల్ బిల్లులను మంజూరు చేయాలని ఎస్‌టియు సంఘం రాష్ట్ర అధ్యక్షులు సదానంద గౌడ్ అన్నారు. మంగళవారం కోదాడ పట్టణంలోని పేరిక హాస్టల్ భవన్‌లో సూర్యాపేట జిల్లా ఎస్‌టియు ఉపాధ్యాయ సంఘం నూతన కార్యవర్గ ఎన్నికలలో పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వ విద్యారంగ పరిరక్షణ ఉపాధ్యాయుల బాధ్యత అన్నారు. ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం లో రాష్ట్రంలో ఏస్టీయూ ఉపాధ్యాయ సంఘం అగ్రస్థానంలో ఉంద న్నారు. జిల్లా నూతన కార్యవర్గం ఉపాధ్యాయ సమస్యలను పరిష్కరించి సంఘాన్ని బలోపేతం చేయాలన్నారు. అనంతరం జరిగిన ఎన్నికలో సూర్యాపేట జిల్లా అధ్యక్షునిగా ఒరుగంటి నాగేశ్వరరావు, జిల్లా ప్రధాన కార్యదర్శిగా బంధం వెంకటేశ్వర్లు, ఆర్థిక శాఖ కార్యదర్శిగా రూప్ల నాయక్‌లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్ష కార్యదర్శులు మాట్లాడుతూ.. జిల్లాలో సంఘం బలోపేతానికి కృషి చేస్తానన్నారు. ఎన్నికల పరిశీలకులుగా నల్లగొండ యాదాద్రి భువనగిరి జిల్లాల అధ్యక్ష కార్యదర్వులు





కొనకంచి వీర రాఘవులు, కల్లూరి రమేష్‌లు వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు ఒరుగంటి నాగేశ్వరరావు, జిల్లా ప్రధాన కార్యదర్శి బంధం వెంకటేశ్వర్లు, జిల్లాలోని పలు మండలాల అధ్యక్ష, కార్యదర్శులు, జిల్లా బాధ్యులు, రాష్ట్ర బాధ్యులు పాల్గొన్నారు.

# భక్తిశ్రద్ధలతో సామూహిక గోపూజ

*కోదాడ రూరల్ ప్రభాతవార్త:*

గొపాష్టమి పర్వదినం సందర్భంగా మున్సిపల్ పరిధిలోని తమ్మర బండ పాలెం గ్రామంలో జాఖోటియా జన ఆయుర్వేద కళా సర్గమ్ నందు గో సంవర్ధన పరిశద్, విశ్వ ఆయుర్వేద్ పరిశద్ ఆధ్వర్యంలో సామూహిక గో పూజ కార్యక్రమం జరిగింది. పట్టణానికి చెందిన ఇమ్మడి అనంత చక్రవర్తి సౌందర్య దంపతులచే అర్చకులు పూజా కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.. హిందూ మంతంలో గోవుకు ప్రాశస్త్యమైన స్థానం ఉందన్నారు. గోమాతను పూజిస్తే ముక్కోటి దేవతలను పూజించిన పూజాఫలం కలుగుతుందన్నారు. గోపూజతో మానసిక ప్రశాంతతో పాటు పలు శారీరక రుగ్మతలను నయం చేసుకోవచ్చున్నారు. ఈ కార్యక్రమంలో కోదాడ మాజీ ఎమెన్మల్యే వెనెపల్లీ చందర్ రావు, గోవా ఎమ్మెల్యే టీ.ఉల్లాస్, డాక్టర్ ఎన్.సీ.రంగాచార్య, డాక్టర్ సురేష్, జకోటియా డాక్టర్ నిరంజని, జకోటియా డాక్టర్ వంగవీటి భరత్ చంద్ర, కనగాల నారాయణ, యశ్వంత్, కోదాడ వాసవి యూత్ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు భరత్ కుమార్, నవీన్, యాదా కిరణ్, నాగ అఖిల్, శ్రీకాంత్, సూర్య, ఫణి తదితరులు పాల్గొన్నారు.






# బాలికను అభినందించిన నాయకులు

*నడిగూడెం, నవంబర్ 21 ప్రభాతవార్త:*



ప్రకృతి పాత్ర అనే అంశంలో రా ష్ట్రస్థాయిలో ఉపన్యాస పోటీలో బహుమతి సాధించిన స్థానిక బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థిని షేక్ నజ్‌మిన్‌ను మంగళవారం బిఆర్ఎస్ నాయకులు ఘనంగా సన్మానించారు. పట్టు శాలువాతో సనా ్మనించి మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. జిల్లా స్థాయిలో ప్రథమస్థానం సాధించడంతో పాటు రాష్ట్రస్థాయిలో ద్వితీయ బహుమతిని గెలుచుకోవడంతో అభినందించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు చంద్రయ్య, రమణారావు, ఉపేందర్, సుధాకర్, బొల్లం శ్రీనివాస్, జలీల్, వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ ఇంటింటి ప్రచారం

*నడిగూడెం, నవంబర్ 21 ప్రభాతవార్త:*



మండలంలోని వివిధ గ్రామాలల్లో బిఆర్ఎస్ నాయకులు మంగళవారం అభ్యర్థి బొల్లం మల్లయ్యయాదవ్‌ను గెలిపించాలని కోరుతూ ఇంటింటి ప్రచారం చేపట్టారు. నడిగూడెం, చాకిరాల, రామాపురం, రత్నావరం, సిరిపురం, వల్లాపురం తదితర గ్రామాల్లో ప్రచారం చేపట్టారు. మెనిఫెస్టోలో పేర్కొన్న అంశాలను ప్రజలకు వివరించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రచారం చేస్తూ మల్లయ్యయాదవ్‌ను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆపార్టీ నాయకులు చంద్రయ్య, ఎం.రమణారావు, బోనగిరి ఉపేందర్, సుధాకర్, జలీల్, బొల్లం శ్రీను, గంగరాజు, వీరబాబు, ధనయ్య తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ యోగాసనాల పోటీకి ఎంపిక

*నడిగూడెం, నవంబర్ 21 ప్రభాతవార్త:*



యోగా ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో అస్సాం రాష్ట్రం గౌహతీలో ఈనెల 23 నుండి 26వరకు జరగనున్న 48వ జాతీయ యోగాసనాల పోటీలకు మండలంలోని నారాయణపురం గ్రామానికి చెందిన రణబోతు జైదీప్‌రెడ్డి ఎంపికైయ్యారు. అండర్ -10 గ్రూపు విభాగంలో పోటీ పడేందుకు జైదీప్‌రెడ్డి వెళ్లనున్నారు. తెలంగాణ రాష్ట్రం తరపున సూర్యాపేట శ్రీస్వామి నారాయణ గురుకుల ఇంటర్నేషల్ స్కూల్‌లో జైదీప్‌రెడ్డి నాల్గవ తరగతి చదువుతున్నారు. జాతీయ యోగాసనాల పోటీకి ఎంపిక కావడం పట్ల పాఠశాల ఉపాధ్యాయులు, నారాయణపురం గ్రామస్తులు అభినందించారు. మరిన్ని విజయాలను సాధించాలని ఆకాంక్షించారు.

# బిఆర్ఎస్ ప్రభుత్వంలో ప్రతి కులానికి సంఘ భవనాలు

**బిఆర్ఎస్ ప్రభుత్వంలోనే అభివృద్ధి**
**వైద్యులు సంజయ్‌కుమార్‌ను గెలిపించాలి**
**జగిత్యాల నియోజకవర్గ ఇంచార్జీ**
**జి.రాజేశంగౌడ్,ఎమ్మెల్సీ ఎల్.రమణ**



జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :

బిఆర్ఎస్ ప్రభుత్వంలోనే ప్రతి కుల సంఘానికి భూమితో పాటు భవనాలు నిర్మించామని జగిత్యాల నియోజకవర్గ ఇంచార్జీ రాజేశంగౌడ్,ఎల్.రమణ పేర్కొన్నారు.బిఎన్ గార్డెన్ నందు మంగళవారం నిర్వహించిన నాయి బ్రాహ్మణ సంఘం ఆత్మీయుల సమ్మేళనంలో ముఖ్య అతిథిగా జగిత్యాల నియోజకవర్గం ఇంచార్జీ రాజేశంగౌడ్,ఎమ్మెల్సీ ఎల్.రమణ,యువ నాయకులు ఎల్.కార్తీకేయ,నాయిబ్రాహ్మణ సంఘం జిల్లా అధ్యక్షులు మానాల కిషన్,టౌన్ అధ్యక్షులు రాచర్ల విజయ్,ప్రధానకార్యదర్శి గంగిపెల్లి వేణుమాదవ్,ఉపాధ్యాక్షులు బండి గంగారాం,సహ కార్యదర్శి మూడపల్లి మధుసూధన్,నాయిబ్రాహ్మణ సంఘ కార్యకర్తలు, యువకులు,మహిళలు,తదితరులు పాల్గొన్నారు. జగిత్యాల నియోజకవర్గ అభ్యర్థి డా.సంజయ్ కుమార్‌ను కారు గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని జగిత్యాల ఇంచార్జీ రాజేశంగౌడ్ కోరారు.నాయిబ్రాహ్మణ కోసం 250 యూనిట్ల కరెంటు ఉచితంగా అందజేసిన ఏకైక గవర్నమెంట్ అని తెలియ చెప్పారు. హైదరాబాద్‌లో ప్రతి ఒక్క కులానికి స్థలాలను ఇచ్చి భవనాలకు నిర్మించడానికి ఆర్థికంగా అందజేసిన మొట్టమొదటి టిఆర్ఎస్ గవర్నమెంట్ అందుకే ఇంకా అభివృద్ధి జరగాలంటే కారు గుర్తుకు ఓటేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.

# 70 ఏండ్లు పాలించింది కాంగ్రెస్,బిజెపిలే కానీ అభివృద్ధి చేయడంలో విఫలం

**పదేండ్ల బిఆర్ఎస్‌లో అనేక అభివృద్ధి సంక్షేమ పథకాలు**
**కార్నర్‌మీట్‌లో జగిత్యాల**
**బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి సంజయ్‌కుమార్**

సారంగాపూర్,ప్రభాతవార్త :





జగిత్యాల జిల్లా బీర్‌పూర్ మండలం పలు గ్రామాల్లో కార్నర్ మీటింగ్‌లో పాల్గొన్న జగిత్యాల ఎమ్మెల్యే అభ్యర్థి సంజయ్‌కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పథకాలు వివరించి కారుగుర్తుకు ఓటు వేసి ఆశీర్వదించాలని అన్నారు.పలు గ్రామాల్లోని 50 మంది యువకులు బిజెపి,కాంగ్రెస్ పార్టీల నుండి బిఆర్ఎస్ పార్టీలో చేరారు.అనంతరం జై సంజయ్ అన్న పాటల సిడిని ఆవిష్కరించారు.గత ప్రభుత్వాలు సర్కార్ దవఖానాలు,బడులను చాలా నిర్లక్ష్యం చేశాయని,కానీ బిఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మౌళిక వసతులు కల్పించామని అన్నారు.కరెంటు 24 గంటలు ఇస్తున్నామని, చెరువులను బాగుచేసుకున్నామని, రోళ్లవాగు 99 శాతం పూర్తి చేశామని అన్నారు.2014లో జీవన్‌రెడ్డికి బిఆర్ఎస్ సర్కార్ ప్రతి సంవత్సరం రూ.3 కోట్లు నిదులిచ్చిందని,ఈ డబ్బులతో ఎక్కడ పనిచేసిండు...ఏ నియోజకవర్గానికి ఏం చేసిండో చెప్పాలన్నారు.బిఆర్ఎస్ మరోమారు అధికారం చేపట్టాక అందరికీ దళితబంధు, బిసి బంధు అందిస్తానని అన్నారు.నవంబర్ 30న జరిగే ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ చంద్రశేఖర్‌గౌడ్ తదితరనాయకులు పాల్గొన్నారు.

## ఓట్ల కోసం వచ్చే నాయకులను ప్రశ్నించండి

గోదావరిఖని, ప్రభాతవార్త.




ఓట్ల కోసం వచ్చే నాయకులను సమస్యలపై ప్రజలు ప్రశ్నించాలని పౌర హక్కుల సంఘం సహాయ కార్యదర్శి మాదన కుమారస్వామి అన్నారు. గోదావరిఖనిలోని స్థానిక తీన్ చౌరస్తా వద్ద గల అంబేద్కర్ విగ్రహం ముందు ఓట్ల కోసం వచ్చే నాయకులను సమస్యలపై ప్రజలు ప్రశ్నించాలని కరపత్రాన్ని మంగళవారం విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు దశాబ్ద పాలనలో 1975 నాటి ఎమర్జెన్సీని మించి అప్రకటిత ఎమర్జెన్సీ అమలు చేస్తూ, ప్రజాస్వామిక విలువలను కాలరాస్తూ, ప్రజలకు అండగా ఉన్న ప్రశ్నించే గొంతులకను అణిచివేస్తుందని అన్నారు. ఎన్నికలు జరుగనున్న నేపథ్యంలో అధికార ప్రభుత్వాలకు చెందిన నాయకులు ఓట్ల కోసం వస్తున్నారని, వారిని ప్రజలు ప్రశ్నించాలని అన్నారు. కార్యక్రమంలో పౌర హక్కుల సంఘం ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షులు శ్రీపతి రాజగోపాల్, నాయకులు నార వినోద్, బొడ్డుపల్లి రవి, బాలసాని రాయ్య, మార్వాడి సుదర్శన్, ముడిమడుగుల మల్లన్న, కొత్తూరి రవీందర్, పోగుల శేఖర్, గసికంటి నర్సయ్య, వెంకన్న, డాక్టర్ జివివి ప్రసాద్ తదితరులున్నారు.

## కనగర్తిలో పందుల బెడద

**- పట్టించుకోని అధికారులు, ప్రజాప్రతినిధులు**

పెద్దపల్లి, ప్రభాతవార్త.



పెద్దపల్లి మండలంలోని కనగర్తి గ్రామంలో పందులు విచ్చలవిడిగా తిరుగుతూ చేతికి వచ్చిన ధాన్యాన్ని నాశనం చేస్తున్న గ్రామ ప్రజాప్రతినిధులు, అధికారులు పట్టించుకోవడం లేదు. ఆరుగాలం పండించిన పంట చేతికి వచ్చిన తరువాత పందుల విహారంతో ధాన్యంను మేస్తూ నష్టపరుస్తున్నాయని గ్రామ ప్రజాప్రతినిధులకు, అధికారులకు చెప్పిన పట్టించుకోవడం లేదని వాపోతున్నారు. చిన్న పిల్లలు ఆడుతున్న సమయంలో పందుల గుంపు వస్తుండటంతో దాడి చేస్తాయని చిన్నారుల తల్లిదండ్రులు భయపడుతున్నారు. ఇప్పటికైనా అధికారులు దృష్టిలో ఉంచుకొని పందుల బెడద నుంచి కాపాడాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## కొప్పుల ఈశ్వర్ మళ్లీ గెలవాలని కొండగట్టులో ముడుపు కట్టిన యువకులు

గొల్లపల్లి,ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండల కేంద్రానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు మంత్రి కొప్పుల ఈశ్వర్‌ను మరొకసారి భారీ మెజార్టీతో గెలిపించాలని కొండగట్టు ఆంజనేయస్వామి దేవాలయంలో ముడుపులు కట్టారు.అనంతరం వారు మాట్లాడుతూ పేద,బడుగు,బలహీన వర్గాల అభ్యున్నతి కోసం ఎల్లవేళలా కృషిచేస్తూ అహర్నిశలు నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తున్న కొప్పుల ఈశ్వర్ మరోసారి భారీ మెజార్టీతో గెలుస్తున్నారని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు పడాల జలేంధర్,ప్రజాసంఘాల జెఎసి జిల్లా అధ్యక్షులు బోనగిరి మల్‌రెడ్డి,ముదిరాజ్ సంఘం మండల అధ్యక్షులు కోమల జలేంధర్,తెలంగాణ మాదిగ ఐక్యవేదిక రాష్ట్ర కన్వీనర్ దావుల రాకేష్‌కుమార్,కలకోట సత్యం,తడగొండ పవన్‌కళ్యాణ్,తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ స్థాయి కరాటే పోటీల్లో సత్తా చాటిన జగిత్యాల విద్యార్థులు

**- 36 పథకాలు సాధించిన జిల్లా క్రీడాకారులు**

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



హైదరాబాద్‌లోని సరూర్‌నగర్ ఇండోర్ స్టేడియంలో ఈనెల 9,10 తేదిలలో నిర్వహించిన 33వ జాతీయస్థాయి కరాటే పోటీలలో వివిధ రాష్ట్రాలకు చెందిన 3000 మంది క్రీడాకారులు పాల్గొన్న ఈ పోటీలలో జగిత్యాల ఒకినావా మార్షల్ ఆర్ట్ అకాడమీకి చెందిన 20 మంది క్రీడాకారులు పాల్గొని 36 పథకాలు సాధించారని జగిత్యాల జిల్లా స్పోర్ట్స్ కరాటే- డో అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు మర్రిపెల్లి శ్రీనివాస్ తెలిపారు.ఈ మేరకు కటా,కుమితే (ఫైట్) సబ్ జూనియర్,జూనియర్,క్యాడేట్,సీనియర్ బాలుర విభాగాల్లో పాల్గొన్న జగిత్యాల క్రీడాకారులు మున్నా,సహర్షలు మొదటి స్థానంలో నిలవగా శృతి,లాస్యశ్రీ సాయిచరణ్,ద్వితీయ స్థాయిలో స్నేహర్షిత,శ్రీజ,రిషిక,అక్షయ,మేధశ్రీ,అన్విత,అశ్వథామ,శ్రీచరణ్,అఖిల్,అగ్రణీత్,చైతన్య,చరణ్,అఖిలేష్,శమంత్‌పలు పథకాలు సాధించినట్లు వివరించారు.పథకాలు సాధించిన విద్యార్థులను సినిహీరో సుమన్,ఛీఫ్ ఆర్గనైజేషన్,రాజు,కరాటే అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఈ శ్రీనివాస్,చైర్మన్ వసంత్‌కుమార్,సీనియర్ మాస్టర్ ఎం.లింగయ్య,జిల్లా అధ్యక్షులు మర్రిపెల్లి శ్రీనివాస్,అనంతుల సంతోష్,తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన జువ్వాడి

మెట్‌పల్లి రూరల్ - ప్రభాతవార్త :

మెట్‌పల్లి మండలంలోఇ మేడిపల్లి గ్రామానికి చెందిన పురాణం రంజిత్ రోడ్డు ప్రమాదానికి గురై మృతి చెందగా మృతుని కుటుంబాన్ని కాంగ్రెస్ సీనియర్ నాయకుడు జువ్వాడి కృష్ణారావు మంగళవారం పరామర్శించారు. ఈ సందర్భంగా మృతుని కుటుంబానికి తన ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేశారు. ఆయన వెంట గ్రామ మాజీ సర్పంచ్ ఆవుట్ల శంకర్, మల్లిఖార్జున్, గణేష్, జీవన్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధిలో దేశంలోనే తెలంగాణ నెంబర్ వన్



**తుర్కపల్లి ప్రభాతవార్త:**
అభివృద్ధిలో దేశంలోనే తెలంగాణ నెంబర్ వన్‌గా ఉందని ఆలేరు నియోజకవర్గ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి గొంగిడి సునీత మహేందర్ రెడ్డి అన్నారు. మంగళవారం తుర్కపల్లి మండలం గంధమల్ల, ఇంద్రనగర్, భీమరిగూడెం, వీరారెడ్డిపల్లి, ఎంజి బండల్, కోనాపూర్, ఇబ్రహీంపూర్, దత్తాయపల్లి, వేల్పుపల్లి, గుజ్జవానికుంట తండా, జగ్గారెడ్డి కుంట తండా, వెంకటాపూర్, దయ్యం బండ తండా, మంచి రోని మామిండ్లు, తుర్కపల్లి గ్రామాల్లో ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. తెలంగాణ ప్రభుత్వంలో మనిషి పుట్టినప్పటి నుండి చనిపోయేంత వరకు ప్రతి ఒక్కరికి ఉపయోగపడే అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారని అన్నారు. రైతుల అభివృద్ధికి రైతుబంధు, రైతు భీమా పథకాలను బీఆర్ఎస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని అన్నారు. మహిళలకు కల్యాణ లక్ష్మీ, షాదీ ముబారక్ పథకాలు కేసీఆర్ అందిస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను చూసి మరొక్కసారి కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. తుర్కపల్లి మండలంలోని అన్ని గ్రామాలకు ప్రత్యేక నిదులు కేటాయించి అన్ని రంగాల్లో అభివృద్ధి చేశానని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు పిన్నపురెడ్డి నరేందర్ రెడ్డి, రాష్ట్ర నాయకులు కల్లూరి రామచంద్రారెడ్డి, సూదగాని హరి శంకర్ గౌడ్, జెడ్పి వైస్ చైర్మన్ ధనావత్ బిక్కు నాయక్, ఎంపీపీ భూక్య సుశీల రవీందర్ నాయక్, పిఎసిఎస్ చైర్మన్ సింగిరెడ్డి నరసింహారెడ్డి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ గట్టు తేజస్వి నిఖిల్, మాజీ ఎంపీపీలు బోఓరెడ్డి రాంరెడ్డి, బబ్బూరి రవీంద్రనాధ్ గౌడ్, ఎంపీటీసీ గిద్దె కరుణాకర్, సర్పంచులు పోగుల ఆంజనేయులు, నాంసాని సత్యనారాయణ, సాగర్ల వాణి పరమేష్ యాదవ్, నాగారం మహేందర్, వెన్నకూచి రామ్మోహన్ శర్మ, కల్లూరి ప్రభాకర్ రెడ్డి, కోఆప్షన్ సభ్యుడు రహమద్ షరీఫ్, ఏఎంసీ డైరెక్టర్లు, పిఎసిఎస్ డైరెక్టర్లు, గ్రామ శాఖ అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మాదిగల మద్దతు గాదరి కిషోర్‌కే

## వరిగడ్డి చందు మాదిగ

**మోత్కూర్ ప్రభాతవార్త:**
త్వరలో జరగనున్న తెలంగాణ రాష్ట్ర సార్వత్రిక అసెంబ్లీ ఎన్నికలలో తుంగతుర్తి నియోజకవర్గం మాదిగలంతా బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి అయిన గాదరి కిషోర్‌కి మద్దతుగా నిలబడి గెలిపిస్తామని ఎంఎస్ఎఫ్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ వరిగడ్డి చందు మాదిగ పిలుపునిచ్చారు. మంగళవారం రోజున మోత్కూర్ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన టిఎంఆర్ పేస్ ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన హాజరై మాట్లాడుతూ.. మాదిగల అభివృద్ధే ధ్యేంగా పనిచేస్తున్న తుంగతుర్తి శాసనసభ్యులు గాదరి కిషోర్ కుమార్‌ని మరోసారి గెలిపించుకునే బాధ్యత నియోజకవర్గ మదిగలంతా తీసుకుంటామని, దళితబంధు పథకం ద్వారా ప్రతి కుటుంబానికి రూ.10లక్షల ఆర్థిక సహాయం అందించిన ఆయనను మేము మాదిగలంతా గుండెలో పెట్టుకొని కాపాడుకుంటామని తెలిపారు. అదేవిధంగా పేరుకు మాదిగ అని చెప్పి ఎప్పుడూ మాదిగల అభ్యున్నతిని కోరుకొని మందుల సామేలును, వర్గీకరణ పేరుతో మాదిగలను మోసం చేసిన కాంగ్రెస్ పార్టీకి తప్పక గుణపాఠం చెప్పి వారిని ఓడిస్తామని ఆయన హెచ్చరించారు. మాదిగలను రాజకీయంగా, ఆర్థికంగా, సామాజికంగా కడుపులో పెట్టుకొని కాపాడుకున్న గాదరి కిషోర్ మూడోసారి గెలిచి తుంగతుర్తి నియోజకవర్గం అంతా అధిక శాతంలో ఉన్న మాదిగల అందరికీ దళిత బంధు కేటాయిస్తా



అని ముఖ్యమంత్రి కేసీఆర్‌తో చెప్పించడంలోని ఆయన చిత్తశుద్ధి మన పట్ల ఆయనకు ఉన్న అంకితభావం మాకు అర్థమైందని ప్రతి మాదిగ తెలుసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో టిఎంఆర్‌పిఎస్ మండల అధ్యక్షుడు కూరెళ్ళ రాజశేఖర్ మాదిగ, కూరెళ్ళ గంగులు మాదిగ, కూరెళ్ళ నరసింహ మాదిగ, మెంట ఎల్లయ్య మాదిగ, మాదిగ, వడ్డేపల్లి ఐలయ్య మాదిగ, కొమ్ము సైదులు మాదిగ, చుక్క యాదయ్య యాదిగ, గొర్రెల పెంటయ్య మాదిగ, కోరల నరసింహ మాదిగ, కోరల యాదగిరి మాదిగ, బూసిపాక నాగరాజు మాదిగ, శీను బిక్షపతి, సురేష్, స్వామి, నరసింహ, అవినాష్, రాజు, మహేష్, శ్రీను, సైదులు, సునీల్, రాజు, ప్రవీణ్, వెంకటేష్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.


# తుంగతుర్తి నియోజకవర్గం భవిష్యత్తు కోసం గాధరి కిషోర్‌ను ఆశీర్వదించండి

**మోత్కూర్ ప్రభాతవార్త:**
తుంగతుర్తి నియోజకవర్గం ప్రజల కోసం సబన్న జాతుల అభివృద్ధి కోసం బీఆర్ఎస్ పార్టీని ఆశీర్వదించి నియోజకవర్గ బిఆర్ఎస్ అభ్యర్థి గాదరి కిషోర్‌కుమార్‌ను గెలిపించాలని ఓయు జేఏసీ సీనియర్ నాయకులు మర్రి అనిల్ కుమార్, రైతుబంధు సమితి జిల్లా సభ్యులు దబ్బేటి శైలజ ఓటర్లను అభ్యర్థించారు. మంగళవారం జంగాలవాడ చాకలివాడలో ముమ్మరంగా ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇంటింటికి కలియ తిరుగుతూ కేసీఆర్ సంక్షేమ పథకాలను గాదరి కిషోర్ కుమార్ చేస్తున్న అభివృద్ధి పథకాలను ఓటర్లకు వివరించారు. నియోజకవర్గంలో పది సంవత్సరాలుగా అంకితభావంతో పనిచేస్తున్న గాదరి కిషోర్ కుమార్‌ను అభినందించే ఆశీర్వదించాల్సిన అవసరం ఉందని వారు కోరారు. మోత్కూర్ మున్సిపాలిటీ ఏర్పరిచి రోడ్డు వెడల్పు కార్యక్రమాన్ని చేపట్టి అభివృద్ధికి దోహదపడ్డారని, ధోబి ఘాటు నిర్మించి రజకులకు సహాయం అందిస్తున్నారని, బీసీ బంధు, దళిత బంధు, గృహలక్ష్మి ఇలాంటి సంక్షేమ పథకాలు దశలవారీగా అందుతాయని, ఒకేసారి అంతమంది అర్హులకు ఇవ్వలేక ఇబ్బంది పడుతున్న బీఆర్ఎస్ అభ్యర్థిని అర్థం చేసుకొని ముందకు సాగాలని సంక్షేమ పథకాలు అందరికి ఒకేసారి లభించవని, దశలవారీగా లభించే బాధ్యత ఎమ్మెల్యే స్వీకరిస్తున్నారని, ప్రజలు అర్థం చేసుకోవాల్సిన అవసరం ఉందని వారి కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ నీటి సంఘం చైర్మన్ నల్ల ప్రభాకర్, బీఆర్ఎస్ జిల్లా యువజన నాయకులు కందుల విక్రాంతు, మున్సిపాలిటీ మహిళా అధ్యక్షురాలు కట్ట ఇంద్రజ్యోతి, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు బయని రాజు, బోడ శ్రీను, మరి ఆనందం, ఫ్రూట్స్ కిషన్, గుంటి రమేష్, కూచంపల్లి లక్ష్మయ్య, జంగాల కాలనీవాసులు, రజక కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.



# అమ్మ ఒడి అనాధాశ్రమానికి హై స్కూల్ హెచ్‌ఎం సాయం

**రాజాపేట ప్రభాతవార్త:**
రాజాపేట మండలం పారుపలల్లి ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి.రాంప్రసాద్ యాదగిరిగుట్ట మండలం వంగల్లి గ్రామంలో గల మానసిక దివ్యాంగుల కొరకు అమ్మ ఒడి అనాధ ఆశ్రమానికి రూ.4వేలు విరాళం అందజేశారు. దానితో ఆశ్రమం వారు టేబుల్ ఫ్యాన్ కొనుగోలు చేశారు. ఈ సందర్భంగా బుస్సా రమేష్ మాట్లాడుతూ.. అనాధల పట్ల సామాజిక బాధ్యతగా భావించి వారికి సహాయ సహకారాలు అందించడం అభినందనీయమని కొనియాడారు. ఉపాధ్యాయ బృందం, గ్రామస్తులు, ఆశ్రమ నిర్వాహకులు, రాజాపేట మండల జర్నలిస్టు ఫోరం అసోసియేషన్ అధ్యక్షులు ఉప్పల రమేష్, పాలకవర్గ సభ్యులు అభినందించారు.




## యాదాద్రి భువనగిరి వార్త

# రెడ్ క్రాస్ వైద్య శిబిరాలతో గ్రామాల్లో వృద్ధులకు ఎంతో మేలు

## ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా చైర్మన్ డాక్టర్ జి.లక్ష్మీనరసింహారెడ్డి



**మోటకొండూర్,నవంబర్ 21, ప్రభాతవార్త:**
గ్రామాలలో వృద్ధులకు వైద్య సేవలు అందించేందుకు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ నిర్వహిస్తున్న ఉచిత వైద్య శిబిరాలు ఎంతో మేలు చేస్తున్నాయని యాదాద్రి భువనగిరి జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ డాక్టర్ జి.లక్ష్మీ నర్సింహారెడ్డి అన్నారు. మంగళవారం మోటకొండూర్ మండల పరిధిలోని తేర్యాల గ్రామపంచాయతీ ఆవరణలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ యాదాద్రి భువనగిరి జిల్లా శాఖ ఆధ్వర్యంలో డబ్ల్యూసిడి, ఎస్సీ డిపార్ట్మెంట్, సీనియర్ సిటిజెన్స్ సంయుక్త నిర్వహణలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా లక్ష్మి నరసింహ రెడ్డి మాట్లాడుతూ.. గ్రామాలలో తగిన వైద్యం అందక ఇబ్బందులు పడుతున్నటువంటి వయోవృద్ధులకు తమ సంస్థల ద్వారా ఉచితంగా పరీక్షలు చేయడంతో పాటుగా ఉచితంగా మందులు కూడా ఇస్తున్నామని తెలిపారు. ఇలాంటి వైద్య శిబిరాలను వృద్ధులంతా సద్వినియోగం చేసుకోవాలని లక్ష్మీనరసింహారెడ్డి కోరారు. ఈ సందర్భంగా 96 మంది వయోవృద్ధులకు ఉచితంగా వైద్య పరీక్షలు చేసి, మందులను ఉచితంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెడ్ క్రాస్ జిల్లా వైస్ చైర్మన్ దిడ్డి బాలాజి, డైరెక్టర్లు ఎస్.ఎన్.చారి, ఎస్పీ ఉపేందర్, స్పందన, కెమిస్ట్ రేణుక, సూపర్వైజర్ నరసింహ, స్థానిక సర్పంచ్ పంజాల సత్యనారాయణ గౌడ్, డాక్టర్ విజయ్ కుమార్, ఏఎన్ఎం గీత, ఆశా వర్కర్లు అరుణ, లక్ష్మి, స్థానిక ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# గట్టు తేజస్వి నిఖిల్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీలోకి చేరికలు



**తుర్కపల్లి ప్రభాతవార్త:**
వీరారెడ్డిపల్లి గ్రామం నుండి తుర్కపల్లి మండల బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ గట్టు తేజస్వి నిఖిల్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి గొంగిడి సునీత మహేందర్ రెడ్డి సమక్షంలో మంగళవారం ఇతర పార్టీల నుండి యువకులు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా సునీత మహేందర్ రెడ్డి వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎస్ఐ సుధాకర్ రెడ్డి ఆధ్వర్యంలో రాజాపేటలో ముమ్మర వాహనాల తనిఖీలు

**రాజాపేట ప్రభాతవార్త:**
అఅసెంబ్లీ ఎన్నికల సందర్భంగా రాజాపేట మండలంలో మంగళవారం తనిఖీలను మరింత ముమ్మరం చేశారు. ఎస్ఐ సుధాకర్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రత్యేక పోలీసులు, స్థానిక పోలీసు బృందం, అధికారులు వాహనాలను క్షుణ్ణంగా తనిఖీలు చేశారు. రూ.50వేల కంటే ఎక్కువ నగదు, నిబంధనలకు విరుద్ధంగా మద్యం రవాణా కాకుండా ఈ తనిఖీలను కొనసాగించారు.

# బిఆర్ఎస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యం

**ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి**

జూలపల్లి, ప్రభాతవార్త :



రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో ప్రతిపక్షాలకు మూడోసారి భొంగపాటేనని పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి స్పష్టం చేశారు. జూలపల్లి మండలం కాచాపూర్, కీమలాటపల్లి గ్రామాలలో మంగళవారం రోజున గడపగడపకు వెళ్లి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను, నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధి పనులను వివరించారు. అనంతరం మాట్లాడుతూ అధికారంలో ఉన్నప్పుడు ఏం చేశారని ప్రజలు మరోసారి నమ్మి ఓట్లు వేస్తార న్నారు. మూడోసారి ముఖ్య మంత్రిగా కేసీఆర్ ప్రమాణ స్వీకారం చేయడం ఖాయమని, పెద్దపల్లి లో సైతం గులాబీ జెండా ఎగురుతుందన్నారు. వారంటీ లేని పార్టీ ఆరు గ్యారెంటీలు ఇచ్చినా ప్రజలు కాంగ్రెస్ పార్టీని నమ్మే పరిస్థితి లేదన్నారు. సంక్షేమ పథకాల అమలులో దేశంలోని తెలంగాణ నవంబర్ వన్ స్థానంలో ఉందని, ప్రపంచంలో ఎక్కడా కూడా కేసీఆర్ అందిస్తున్న పథకాలు లేవన్నారు. రైతుబంధు, రైతు బీమా, కళ్యాణ లక్ష్మీ, షాదీ ముబారక్, దళిత బంధు, బీసీ బంధు, మైనార్టీ బంధు, కేసీఆర్ కిట్టు, జిల్లాకు ఓ మెడికల్ కాలేజీ వంటివి ఒక్కటి కూడా కాంగ్రెస్, బిజెపి పాలిత రాష్ట్రాల్లో లేవన్నారు. నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేస్తానని రాబోయే ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి మరోసారి ప్రజలు అండగా నిలవాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రఘువీర్ సింగ్, ఎంపీపీవ కూసుకుంట్ల రమాదేవి, జెడ్పిటిసి బొద్దుల లక్ష్మణ్, మండల పార్టీ గౌరవాధ్యక్షులు కంది చొక్కారెడ్డి, వైస్ ఎంపీపీ మొగురం రమేష్, వైస్ చైర్మెన్ కంది మల్లారెడ్డి, అనుబంధ సంఘాల అధ్యక్షులు కత్తెర్ల శ్రీనివాస్, తమ్మడవేణి మల్లేశం, లక్ష్మీ నర్సయ్య, సర్పంచ్ కొత్త శకుంతల రవి, ఎంపీటీసీ పల్లె స్వరూప ప్రసాద్, మెండె తిరుపతి, ఉపసర్పంచ్ గండు మల్లారెడ్డి, మండల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, భారత రాష్ట్ర సమితి ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# బ్యాలెట్ యూనిట్ ర్యాండమైజేషన్ పూర్తి

సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త :



సిరిసిల్ల, వేములవాడ అసెంబ్లీ ని నియోజకవర్గాల పరిధిలో ఎన్నికల నిర్వహణ జిల్లాకు అదనంగా కేటాయించిన 384 లు బ్యాలెన్స్ బ్యాలెట్ యూనిట్‌లు 384 మొత్తం 768 బ్యాలెట్ యూనిట్‌లకు ర్యాండమైజేషన్ మంగళవారం సమీకృత కార్యాలయంలో జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి అధ్వర్యంలో నిర్వహించారు. గుర్తింపు పొందిన పార్టీల సమక్షంలో సిరిసిల్లకు 359 బ్యాలెట్ యూనిట్‌లు, వేములవాడ అసెంబ్లీ నియోజకవర్గంకు 325 బ్యాలెట్ యూనిట్‌లను కేటాయించారు.

# ఘనంగా ప్రపంచ మత్స్యకార దినోత్సవ వేడుకలు

జూలపల్లి, ప్రభాతవార్త :



జూలపల్లి మండలం వడుకాపూర్ గ్రామంలో మంగళవారం రోజున పెద్దమ్మ తల్లి దేవాలయంలో ముదిరాజ్ కులస్తులు ప్రపంచ మత్స్యకార దినోత్సవం సందర్భంగా ముదిరాజ్ జెండా ఎగరవేసి తమ కులదైవం అయినా పెద్దమమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ముదిరాజ్ మహాసభ జూలపల్లి మండల అధ్యక్షులు జెట్టి సతీష్ మాట్లాడుతూ ఈ తెలంగాణ రాష్ట్రంలో ముదిరాజులందరూ కూడా ఐక్యమత్యంతో ఉండి తమ హక్కులను సాధించుకోవడానికి పాటు పడాలని, విద్య, ఉద్యోగం ఆర్థికం రాజకీ యంగా ఎదగాలని ముదిరాజ్ బిడ్డలందరూ కూడా ఉన్నత స్థాయికి రావాలని తమ జాతిని కాపాడుకోవడానికి ముదిరాజ్ బిడ్డలందరూ కంకణ బద్ధులై తమ జాతి కోసం పనిచేయాలని తెలంగాణ రాష్ట్రంలో ముదిరాజులను అణిచివేతకు గురి చేస్తున్నారని, ఉమ్మడి రాష్ట్రంలో ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వం ముదిరాజులను బిసిడి నుండి బీసీ ఏ గా జీవో ఇచ్చారని కానీ కొన్ని దుష్ట శక్తులు ఆ జీవోను అడ్డుకొని ముదిరాజులకు అన్యాయం చేశారని తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక ముదిరాజుల బిడ్డల భవిష్యత్తు బంగారు మయం అవుతుందని అనుకుంటే ఇంకా అందకారం అయిందని తెలిపారు. ఈ తెలంగాణ ప్రభుత్వాన్ని ఎన్నోసార్లు వేడుకున్నా తమను లెక్క చేయలేదని దీనివల్ల మొన్న రాసిన గ్రూపు పరీక్షల్లో తమకు మెరిట్ మార్కులు వచ్చినా గాని ఉద్యోగాలు రాక తమ భవిష్యత్తును కోల్పోయారని ఆయన తెలియజేశారు. ఈ విధంగా మన మీద మన జాతి మీద దాడులు జరుగు తున్నాయి. కాబట్టి ఈ దాడులను ఎదుర్కోవాలంటే మనం ముదిరాజులు అంతా కూడా ప్రపంచవ్యాప్తంగా, రాష్ట్ర వ్యాప్తంగా ఐక్యమత్యంతో పోరాడాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ గ్రామశాఖ అధ్యక్షులు కనకట్ల స్వామి, కోశాధికారి తీగల రమేష్, డైరెక్టర్లు జెట్టి రాజయ్య, కనకట్ల శ్రీనివాస్, జెట్టి వెంకటేశం, ముదిరాజ్ కులస్తులు దావర్ల రాజయ్య, జెట్టి సంపత్, ముత్యాల కనకయ్య, కనకట్ల తరుణ్, జెట్టి సతీష్, ముదిరాజ్ కులస్తులు పాల్గొన్నారు.

# మహిళ సెలక్షన్ ట్రయల్స్

సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త :

జిల్లా స్థాయి మహిళల కబడ్డి సెలక్షన్ ట్రయల్స్ నిర్వహించడం జరుగుతుందని జిల్లా కబడ్డి అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి తిరుపతి ప్రకటనలో మంగళవారం పేర్కొన్నారు. ఈ సందర్భంగా తిరుపతి మట్లాడుతూ ఈ నెల 26న జిల్లా స్థాయి కబడ్డి సెలక్షన్ నిర్వహించడం జరుగుతుందని వారిని డిసెంబర్ లో రాష్ట్ర స్థాయి టోర్నమెంట్‌లో పాల్గొనడం జరుగుతుందని తెలిపారు. ఈ అవకాశన్ని క్రీడా కారులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. సెలక్షన్ ట్రయల్స్ పాల్గొనే వారు 75కిలలో బరవు ఉండాలని అన్నారు. పత్తిపాక వీది సిద్దార్థా ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో మధ్యాహ్నం 2గంటలకు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. క్రీడకారులు గంట ముందు పిఈటి మదన్‌కు పేర్లను అందించగలరని అన్నారు.

# కల్వచర్లలో అవగాహన సదస్సు

రామగిరి-ప్రభతవార్త



రామగిరి పోలీస్‌స్టేషన్ పరిధిలోని కల్వచర్ల గ్రామంలో ఎస్సై కటికే రవిప్రసాద్ ఆధ్వర్యంలో ఎన్నికల నియమావళి గురించి ప్రజలకు, యువతకు మరియు రాజకీయ వ్యక్తులకు అవగాహన సదస్సు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అందరిని ఉద్దేశించి రానున్న తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలలో అందరూ శాంతియుత వాతావరణంలో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడకుండా, ఎన్నికలు సజావుగా జరిగే విధంగా తోడ్పడాలని తెలిపారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా శాంతి భద్రతలను కొనసాగించుటకు అందరు సహకరించావాలని తెలియజేసారు. ఎవరికైన అసాంఘిక కార్యకలాపాల గురించి తెలిస్తే వెంటనే సమాచారం అందించాలని కోరారు.

# దాసరి గెలుపు కోసం ఇంటింటా ప్రచారం

ఎలిగేడు, ప్రభాతవార్త :



పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని మంగళవారం ఎలిగేడు మండల కేంద్రంలో మాజీ ఎంపీపీ కవ్వంపల్లి లక్ష్మీ దుర్గయ్యల ఆధ్వర్యంలో ఇంటింటికి తిరిగి ప్రచారం నిర్వహించారు. తెలంగాణ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక సౌభాగ్య లక్ష్మీ పథకం ద్వారా అర్హులైన మహిళలకు 3000 రైతు సంక్షేమం కోసం రైతుబంధు 16 వేల పెంపు గ్యాస్ సిలిండర్ 400 కి అందజేస్తుందన్నారు. అభివృద్ధి ప్రదాత పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను కోరారు.

# ఈ నెల 25న వేములవాడకు యుపి సిఎం యోగి

వేములవాడ, ప్రభాతవార్త.



ఈ నెల 25న వేములవాడకు ఉత్తర్‌ప్రదేశ్ సిఎం యోగి ఆదిత్యనాథ్ వస్తున్నారని బిజెపి జిల్లా అధ్యక్షుడు ప్రతాప రామకృష్ణ తెలిపారు. తెలంగాణలో బిజెపి పాగా వేసేందుకు ముమ్మర ప్రయత్నాలు చేస్తుంది. ఈ నేపథ్యంలో బిజెపి అభ్యర్థి చెన్నమనేని వికాస్ రావు తరుపున వేములవాడలో బహిరంగ సభలో పాల్గొని ప్రసంగించనున్నారు. యోగి రాక సందర్భంగా కట్టుదిట్టమైన భద్రత చర్యలు చేపట్టనున్నారు. హెలిప్యాడ్ నుంచి బహిరంగ సభ స్థలం వరకు 5వేల మందితో భారీ ర్యాలీగా వెళ్లనున్నారు.

# ధన్వంతరి జయంతిని పురస్కరించుకుని క్యాలెండర్ ఆవిష్కరణ

జనగామ టౌన్, నవంబరు 21 ప్రభాతవార్త :

జనగామ జిల్లా నాయీబ్రాహ్మణసంఘం కేంద్ర కార్యాలయంలో ధన్వంతరి జయంతిని పురస్కరించుకుని సంఘం సభ్యులు క్యాలెండర్ ఆవిష్కరించారు. మంగళవారం జనగామ జిల్లాకేంద్రంలోని నాయీబ్రాహ్మణ సంఘం కేంద్ర కార్యాలయంలో జరిగిన సమావేశంలో నాయీబ్రాహ్మణ కులదైవం ధన్వంతరి జయంతి సందర్భంగా గ్రామ గ్రామాన ధన్వంతరి విశిష్టత తెలిసేలా, ఆయుర్వేద వైద్యంలో అంతర్భాగంగా ఉన్న పారా మెడికల్ పనితనాన్ని మంగళవారు చేసే పనిలో ఉందనేది సమాజానికి చాటిచెప్పేలా ప్రతీ షాపులో నాయీబ్రాహ్మణులు సామాజిక వైద్యులు అనే క్యాలెండర్ ఉండాలని క్యాలెండర్ ఆవిష్కరించినట్లు సంఘం సభ్యులు తెలిపారు.

# అనుమతి లేకుండా పోస్టర్లు అంతికించకూడదు

నర్సంపేట, నవంబర్ 21, ప్రభాతవార్త

ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆయా పార్టీల అభ్యర్థుల గుర్తులు, ఫోటోలు అట్టించకూడదని స్థానిక ఎస్ఐ చరణ్ తెలిపారు. ప్రైవేటు సంస్థలు పాఠశాలల ప్రహారీ గోడల మీద విద్యుత్ స్తంభాలకు ఎలాంటి వాల్‌పోస్టర్లు అట్టించకూడదని ప్రైవేటు వ్యక్తులకు సంబంధించిన గోడలపై అతికిస్తే వారి అనుమతి తీసుకోవాల్సి ఉంటుందన్నారు. ఎన్నికల నియమావళిని అందరు పాటించాలని తీసుకోవాల్సి ఉంటుందన్నారు.

# బీఆర్ఎస్ సర్కారు హయాంలోనే సబ్బండ వర్గాల సంక్షేమం, అభివృద్ధి



**కోదాడ రూరల్ ప్రభాతవార్త :** బీఆర్ఎస్ సర్కార్ హయంలోనే సబ్బండ కులాల అభివృద్ధి సంక్షేమం జరిగిందని కోదాడ శాసనసభ్యులు, బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి బొల్లం మల్లయ్య యాదవ్ అన్నారు. మంగళవారం స్థానిక గుడుగుండ్ల అప్పయ్య ఫంక్షన్ హాల్‌లో వడ్డెర కుల ఆత్మీయ సమ్మేళనంలో ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ ముఖ్యఅతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత ఐదు సంవత్సరాల నుంచి ప్రజలకు చెప్పిన హామీలు మొత్తం నెరవేర్చామని అన్నారు. కారు గుర్తుకు వేసిన ఓటు కోదాడలో ఎన్నో అభివృద్ధి కార్యక్రామలను తీసుకువచ్చింది అని అన్నారు. కాంగ్రెస్ మాటలు నమ్మి మోసపోవదని అన్నారు. రాష్ట్రంలో ఇళ్లులేని వారు ఉండకూడదు అనేది సీఎం కేసీఆర్ లక్ష్యం అని, కోదాడ నియోజకవర్గంలో కూడా ఇళ్లు లేని వారు ఉండకూడదు అనేదే నా శపధం అన్నారు. గత మ్యానిఫెస్టోలను నూటికి నూరు శాతం అమలు చేసిన ఏకైక నాయకుడు కేసీఆర్ అన్నారు. బీఆర్ఎస్ సర్కారు హయాంలోనే మహిళా సంఘాల అభివృద్ధి జరిగిందన్న ఎమ్మెల్యే పనిచేసే ప్రభుత్వానికి సబ్బండ వర్గాలు అండగా నిలబడాలని కోరారు. మరోసారి శాసనసభ్యుబడిగా ఆశీర్వదించండి, సేవకుడిగా పనిచేస్తా అన్నారు. ఇప్పటికే ఎంతో అభివృద్ధి చేశామని, మరోసారి గెలిపిస్తే మరింత అభివృద్ధి చేస్తామని భరోసా ఇచ్చారు. సీఎం కేసీఆర్ రూపొందించిన ఎన్నికల మ్యానిఫెస్టో అద్భుతంగా ఉందన్నారు. అధికారంలోకి రాగానే మహిళలకు సౌభాగ్యలక్ష్మి అందిస్తామని, రేషన్ దుకాణాల ద్వారా సన్న బియ్యం సరఫరా చేస్తామని చెప్పారు. ప్రతిపక్ష నాయకుల మాటలు నమ్మి మోసపోవొద్దని సూచించారు. కారు గుర్తుకు ఓటేసి తనను ఎమ్మెల్యేగా గెలిపించి, కేసీఆర్‌ను ముఖ్యమంత్రి చేయాలని అభ్యర్ధించారు. కాంగ్రెస్ పాలిత రాష్ట్రాలలో ఇస్తున్న ఆసరా పెన్షన్ రెండువందల మాత్రమే అన్న ఎమ్మెల్యే బీఆర్ఎస్ అధికారంలోకి వస్తే పెన్షన్ 5వేలు కాబోతుందన్నారు. గ్యాస్ సిలిండర్ ధర కేవలం రూ.400కే ఇస్తామని, మిగతా భారాన్ని ప్రభుత్వమే భరిస్తుందని అన్నారు. వడ్డెర కుల అభివృద్ధికి సంక్షేమానికి పూర్తి సహకారం అందిస్తామని తెలిపారు. అనంతరం వివిధ పార్టీలకు చెందిన వడ్డెర కులానికి చెందినవారు. టిడిపి నాయకులు చింతల కొండల్, చల్లా వెంకట్ నారాయణ ఆధ్వర్యంలో 200 మంది కార్యకర్తలు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. వడ్డెర సంఘం అధ్యక్షులు బత్తుల ఉపేందర్ అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షులు చందు నాగేశ్వరరావు, పట్టణ మైనార్టీ నాయకులు నయీమ్, కౌన్సిలర్‌లు ఒంటి పులి రమా శ్రీనివాస్, చింతల నాగేశ్వరరావు, కుల సంఘ పెద్దలు చింతల లింగయ్య, పల్లపు పుల్లయ్య, అలకుంట్ల నరసింహ, రాపాణి శ్రీను, వేముల వెంకన్న, తురక పిచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగులకు ఓటు వేసే సౌకర్యాలను పరిశీలించిన ఎన్నికల జనరల్ అబ్జర్వర్



**భువనగిరి ప్రభాతవార్త :** భారత ఎన్నికల కమీషన్ 80 సంవత్సరములు పైబడిన వారికి, దివ్యాంగులకు ఇంటి వద్దనే ఓటు వేసే సౌకర్యం కల్పించిన దృష్ట్యా మంగళవారం ఎన్నికల జనరల్ అబ్జర్వర్ సి.ఎన్.మహేశ్వరన్ ఆలేరు నియోజకవర్గం సంబంధించి కొలనుపాక ఎస్‌సి కాలనీలో, కొలనుపాక రోడ్ పోచమ్మ గుడి వద్ద హోమ్ ఓటింగ్ కార్యక్రమాన్ని పరిశీలించారు. అనంతరం భువనగిరి నియోజకవర్గానికి సంబంధించి భువనగిరి మండలం ముత్తిరెడ్డిగూడెం గ్రామంలో హోమ్ ఓటింగ్ కార్యక్రమాన్ని జనరల్ అబ్జర్వర్ పరిశీలించారు.

## నేడు మర్రిగూడ మండలంలో బిజెపి అభ్యర్థి చలమల పర్యటన

**మర్రిగూడ, 21నవంబర్, ప్రభాతవార్త:**
మర్రిగూడ మండలంలో మునుగోడు నియోజకవర్గ బిజెపి అభ్యర్థి చలమల కృష్ణారెడ్డి పలు గ్రామాలలో పర్యటించనున్నారు. బుధవారం ఉదయం బట్టపల్లి గ్రామంనుండి ఆయన పర్యటన ప్రారంభమై తూర్పుతండా, కొండూరు పడమటి తండా, వెంకబెల్లితండా, చర్లగూడెం, నరసింహాపురం, తమ్మడపల్లిలో పర్యటించనున్నారు. కార్యక్రమానికి ఆయా గ్రామాలలోని ప్రజా ప్రతినిధులు, నాయకులు ,కార్యకర్తలు పాల్గొనాలని, అధిక సంఖ్యలో ప్రజా సమీకరణ చేసి విజయవంతం చేయాలని బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు గంగిడి మనోహర్‌రెడ్డి ఒక ప్రకటనలో కోరారు.

## ప్రారంభానికి ముస్తాబైన సీతారామచంద్రస్వామి ఆలయం

### మూడు రోజుల పాటు ప్రత్యేక పూజలు హోమాలు
### విద్యుత్ దీపాలతో అలంకరించిన దేవాలయం

**పెన్‌పహాడ్, నవంబర్ 21, ప్రభాతవార్త:**
మండల పరిధిలోని మాచారం గ్రామంలో ఆలేరు దాతలు అందించిన కోటి రూపాయలు సహాయంతో నిర్మించిన శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయం ప్రారంభానికి ముస్తాబయింది. ఈ సందర్భంగా దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం నుండి ఈ నెల 23 వరకు జరగనున్న విగ్రహాల ప్రతిష్టాపన మహోత్సవంలో బాగంగా ఇరువంటి వెంకటరమణ పురోహితుల బృందం హోమాలు ప్రారంభించారు. కాగా సీతారామ లక్ష్మణ ఆంజనేయ కీర్తి ద్వజ ఆదిత్య నవగ్రహ గణపతి సుబ్రహ్మణ్య రాదా సమేత శ్రీకృష్ణ ముత్యాలమ్మ పోతురాజు విగ్రహాల ఊరేగింపును పుర వీదుల గుండా ఇంటింటికి బాజా భజంత్రీల నడుమ జలాభిషేకంతో ఊరేగింపు నిర్వహించారు. రాత్రి వేళల్లో ఆలయాన్ని విద్యుత్ దీపాలతో అందంగా అలంకరించారు. ఈ నెల 23న విగ్రహాల ప్రతిష్టాపన అన్నదాన కార్యక్రమం చేపట్టనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఈ దేవాలయ ప్రారంభ ఉత్సవాలకు గ్రామానికి విచ్చేసిన బంధుమిత్రలతో గ్రామంలో పండగ వాతావరణం నెలకొన్నది.





## చిన్ననాటి స్నేహితుడికి ఆర్థిక సాయం చేసిన స్నేహితులు



**జూలూరుపాడు, నవంబర్ 21 – ప్రభాతవార్త:**
మండలంలోని జూలూరుపాడు పంచాయతీకి చెందిన చిన్ననాటి స్నేహితుడు ఎస్‌కే బోలేమియాకు హార్ట్ సర్జరీ చేఉయడం జరిగింది. విషయం తెలుసుకున్న తోటి స్నేహితులు కలిసి వారి ఇంటికి వెళ్లి వారిని పరామర్శించి స్నేహితుడికి ఆర్థిక సాయం కింద రూ.6 వేలు అందించారు. అదే విధంగా వెంగన్నపాలెం గ్రామ పంచాయతీకి చెందిన చిన్ననాటి స్నేహితుడు మోటపోతుల కృష్ణకి కిడ్నీ వ్యాధికి సంబంధించిన ఆపరేషన్ చేశారు. విషయం తెలుసుకున్న తోటి స్నేహితులు కలిసి వారి ఇంటికి వెళ్లి వారిని పరామర్శించి వారికి ఆర్థిక సాయం కింద రూ.2 వేలు ఆర్థిక సాయం చేశారు. స్నేహితులు గుగులోత్ ప్రవీణ్‌కుమార్, కొల్లిపాక నరేష్, నిట్ట శ్రీను, కాసమల్ల సురేందర్, మాదుగుల నాగరాజు, గోవర్ధన్, రజిని బాబు, బాబురావు, బచ్చల కిషోర్, ఎసేకే సమీర్ తదితరులు పాల్గొన్నారు.

## కార్తీకమాసంలో నదీ స్నానం ఎంతో పుణ్యం

**మఠంపల్లి నవంబర్ 21 ప్రభాతవార్త**
ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి లక్ష్మీనరసింహస్వామి దేవాలయం వద్ద కార్తీకమాసంలో కృష్ణానదిలో స్నానమాచరిస్తే ఎంతో పుణ్యం లభిస్తుందని ప్రతీతి. గత కొన్ని సంవత్సరాలుగా పులిచింతల ప్రాజెక్ట్ నిర్మాణం చేసిన అనంతరం మట్టపల్లి దేవాలయం వద్ద కృష్ణానదిలో భక్తులు స్నానం ఆచరించేందుకు అవకాశం పోయింది.దేవాలయ పాలకవర్గం వారు కృష్ణానదిలో మోటార్లు ఏర్పాటు చేసి నల్లాల వద్ద భక్తులు స్నానమాచరించే విధంగా ఏర్పాటు చేశారు. స్వామివారి దర్శనానికి వచ్చిన భక్తులు పవిత్ర కృష్ణానదిలో స్నానం ఆచరించలేకపోయామని కొంత అసంతృప్తి ఉండేది.ప్రస్తుతం పులిచింతల ప్రాజెక్టు వద్ద నీటి నిల్వ తగ్గిపోవడంతో ఆలయం వద్ద ప్రహ్లాదఘాట్, మార్కండేయ ఘాట్‌ల మునక నుండి బయటకు వచ్చాయి.గత ఐదు సంవత్సరాలుగా పులిచింతల ప్రాజెక్ట్ వద్ద 44 టిఎంసిల నీటిని నిల్వ ఉంచడంతో దేవాలయం వద్ద ఘాట్లు మునిగిపోయి భక్తులు స్నానం ఆచరించేందుకు వీలుగాకుండా ఉండేది. ప్రస్తుతం ప్రాజెక్ట్‌లో నీటి నిల్వ తగ్గడంతో ప్రహ్లాదఘాట్, మార్కండేయఘాట్‌ల వద్ద భక్తులు కృష్ణానదిలో స్నానం ఆచరించేందుకు ఆలయపాలకవర్గం వారు ఘాట్ల వద్ద ఎటువంటి అపరిశుభ్రత లేకుండా పారిశుద్ధ్య పనులు,మెట్లను శుభ్రపరచడం, డ్రస్సింగ్ రూంల ఏర్పాటు చేశారు. కార్తీకమాసం కావడంతో భక్తులు పెద్ద సంఖ్యలో ప్రతిరోజు మట్టపల్లి దేవాలయానికి విచ్చేస్తూ ఉంటారు. భక్తులు కృష్ణానదిలో స్నానం ఆచరించేందుకు ఏర్పాట్లు చేయడంతోసంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఆలయ అనువంశిక ధర్మకర్తలు చెన్నూరు మట్టపల్లిరావు, విజయ్‌కుమార్‌లు మాట్లాడుతూ రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుండి కార్తీక మాసంలో స్వామివారిని దర్శించుకునేందుకు పెద్ద సంఖ్యలో భక్తులు వస్తుంటారని వారికి ఎటువంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు చేసినట్లు వారు తెలిపారు.





## నియోజకవర్గంలో సీపీఐకి మరొక భారీ షాక్

**కొత్తగూడెం, నవంబర్ 21 – ప్రభాతవార్త:**
కొత్తగూడెం నియోజకవర్గంలో సీపీఐకి మరొకసారి భారీ షాక్ తగిలి నట్లైంది. నియోజకవర్గంలోని చుంచుపల్లి మండలం మేజర్ పంచాయతీ అయిన బాబూక్యాంప్ పంచాయతీకి చెందిన సర్పంచ్ బాబురావు, 8 మంది వారునడ సభ్యులతో కలిసి పార్టీకి గుడ్‌బై చెప్పి కారెక్కేశారు. ఈ మేరకు ఎంపీ వద్దిరాజు రవిచంద్ర సమక్షంలో బీఆర్ఎస్ కండువాలు కప్పుకున్నారు. పార్టీలో చేరిన వారికి ఆయన సాదరంగా ఆహ్వానించారు. మొన్న సీపీఐ కంచుకోటగా అయిన రుద్రంపూర్ పంచాయతీలో సర్పంచ్ గుమ్మడి సాగర్, వార్డు మెంబర్లు ఎంపీ సమక్షంలో చేరగా, తాజాగా బాబూక్యాంప్ సర్పంచ్, వార్డు సభ్యులు కూడా అదే బాట పట్టారు. దీంతో సీపీఐకి కంచుకోటగా ఉన్న పంచాయతీలను బీఆర్ఎస్ పార్టీ బద్దలు కొట్టినట్లైందని పలువురు చెప్పుకుంటున్నారు.

## బిఆర్ఎస్‌లో చేరిక

**నాంపల్లి,21నవంబర్,ప్రభాతవార్త:**



బిఎస్పీ పార్టీకి చెందిన ఎద్దుల పృధ్వీరాజ్ ఆ పార్టీని వీడి మంగళవారం బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా మండలంలో భారీ ర్యాలి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏడుదొడ్ల రవీందర్‌రెడ్డి, కుంభం కృష్ణారెడ్డి, అడ్వకేట్ నక్క రవీందర్, ఏడుదొడ్ల ప్రభాకర్‌రెడ్డి, ఇట్టెం వెంకట్‌రెడ్డి, వార్డు మెంబర్లు,తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌లో చేరిన నాంపల్లి పట్టణ మాజి సర్పంచ్

**నాంపల్లి,21నవంబర్,ప్రభాతవార్త:**



మునుగోడు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి సమక్షంలో ఆయన క్యాంపు కార్యాలయంలో నాంపల్లి పట్టణ మాజి సర్పంచ్ పెరుమాండ్ల శైలజ శ్యాంసుందర్ మంగళవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాంగ్రెస్ పార్టీయే తెలంగాణకు శ్రీరామ రక్ష అని, మునుగోడులో రాజగోపాల్‌రెడ్డి విజయాన్ని కాంక్షిస్తూ కాంగ్రెస్ పార్టీలో తిరిగి చేరుతున్నట్లు ఆమె తెలిపారు. తెలంగాణ కలను సాకారం చేసిన సోనియాగాంధీకి తెలంగాణలో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించి బహుమతిగా ఇవ్వాలని ఆమె పిలుపునిచ్చారు. రాష్ట్ర అభివృద్ధి చెందాలంటే, నిరుద్యోగ సమస్య, ప్రజా సమస్యలు పరిష్కారం కావాలంటే కాంగ్రెస్ ప్రభుత్వం వల్లనే సాధ్యమవుతుందని ఆమె అన్నారు.

## మత్స్యశాఖ నగదు బదిలీని అమలు చేయాలి

**నల్లగొండ అర్బన్, నవంబర్ 21 ప్రభాతవార్త**



తెలంగాణ రాష్ట్రంలో మత్స్యశాఖలో ఉచిత చేప పిల్లల బదులుగా నగదు బదిలీని అమలు చేయాలని జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మరియు మత్స్యపారిశ్రామిక సహకార సంఘం డైరెక్టర్ కొమ్ము యాదయ్య ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు.మంగళవారం ప్రపంచ మత్స్యకారుల దినోత్సవం సందర్భంగా విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఉత్తర్వుల సంఖ్య 6ను అనుసరించి ఆయా సంఘాలలో దళిత–గిరిజనులకు సభ్యత్వాలు ఇవ్వాలని ఆయన తెలంగాణ ప్రభుత్వాన్ని కోరారు.ఈ సమావేశంలో చిరుమర్తి భిక్షం తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు షోను విజయవంతం చేయండి

**మునగాల, ప్రభాతవార్త :**

కోదాడ నియోజకవర్గంలో బుధవారం బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించే రోడ్ షోను విజయవంతం చేయాలని బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు తోగరు రమేష్ అన్నారు. మంగళవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ .. ఈ నెల 22న బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ రోడ్ షోలో హాజరవుతున్నట్లుతెలిపారు. ఈ కార్యక్రమానికి బీఆర్ఎస్ నాయకులు, అభిమానులు, కార్యకర్తలు, అధిక సంఖ్యలో హాజరుకావాలని అన్నారు. గత మూడు రోజులుగా మండలంలో నిర్వహించిన బీఆర్ఎస్ పార్టీ ప్రచారానికి గ్రామగ్రామాన అపూర్వ స్పందన లభించిందని అన్నారు. దీనికి సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు.

# రాష్ట్ర స్థాయిలో మెరిసిన విద్యార్థులు

### జాతీయ స్థాయిలో కూడా రాణించాలి –డిఈఓ

**నల్లగొండ అర్బన్, నవంబర్ 21 ప్రభాతవార్త**



జాతీయ స్థాయి పోటీలలో విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచి మంచి పేరు తీసుకురావాలని నల్లగొండ జిల్లా విద్యాశాఖాధికారి బి.భిక్షపతి అన్నారు.ఇటీవలి నిర్వహించిన జిల్లా స్థాయి, రాష్ట్ర స్థాయి రోల్‌ప్లే కాంపిటీషన్లో ఉత్తమ ప్రతిభ కనబరిచి ప్రథమ స్థానంలో నిలిచి పాఠశాల పేరు ప్రఖ్యాతలను రాష్ట్ర స్థాయిలో మెరిపింపజేసిన ప్రభుత్వ ఉన్నత పాఠశాల పానగల్ విద్యార్థులను వారి గైడ్ టీచర్లను ఆయన కార్యాలయంలో అభినందించి మాట్లాడారు. ఈ నెల 4న నల్లగొండ జిల్లా కేంద్రంలో ఎస్‌సిఆర్‌టి తెలంగాణ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి రోల్ ప్లే అండ్ ఫోక్ డాన్స్ కాంపిటీషన్‌లో హెల్త్ గ్రోయింగ్ థీమ్‌లో భాగంగా "హెల్త్ ఈజ్ వెల్త్ " అనే అంశంలో రోల్ ప్లే విభాగంలో ఉత్తమ ప్రదర్శన కనబరిచి మోదటి బహుమతిని అందుకున్నారు. పోటీలలో భాగంగా ఈ నెల 9న హైద్రాబాదు లోని ఎస్‌సిఆర్‌టి క్యాంపస్‌లో నిర్వహించిన రాష్ట్ర స్థాయి పోటీలలో ఉపాధ్యాయుల పర్యవేక్షణలో ఉత్తమ ప్రదర్శన ఇచ్చి మోదటి స్థానం సాధించారు. విద్యార్థుల ఉత్తమ ప్రదర్శనకు వారిని ప్రోత్సహించి చక్కని శిక్షణను అందించడంలో పాఠశాల ఉపాధ్యాయులు సత్య నారాయణ, రామనర్సయ్య, శోభారాణిలు కృషి చేయగా విద్యార్థినులను హైద్రాబాదులో పోటీలకు తీసుకువెళ్ళి ప్రోత్సహించిన పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ప్రవీణ కుమారి , శోభారాణి గార్లను, రాష్ట్ర స్థాయిలో పాఠశాలకు మంచి పేరు తెచ్చిన విద్యార్థినులను ఆయన అభినందిచారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులైనా ప్రతిభ ఉంటే ఎక్కడైనా విజయం సాధించగలరని నిరూపించారు పానగల్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థినిలు. హైద్రాబాదు లో ప్రైవేటు, కెజిబివి, ప్రభుత్వ పాఠశాలల నుండి విద్యార్థులు పోటీలలో పాల్గొనగా పానగల్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రథమ బహుమతిని గెలుచుకున్నారు. వీరు డిసెంబర్‌లో దేశరాజధాని ఢిల్లీలో జరుగనున్న జాతీయ స్థాయి పోటీలకు అర్హత సాధించారు. వారం రోజులు అక్కడే ఉండి వివిధ అంశాలలో దేశంలోని అనేక పాఠశాలల విద్యార్థులతో పోటీల లో పాల్గొని మంచి ప్రదర్శన ఇవ్వాలని, ఉపాధ్యాయులకు విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు.వారికి ఎటువంటి సహాయ సహకారాలు కావాలన్నా తాము అందిస్తామని, వారికి మంచి శిక్షణను కూడా అందజేస్తామని తెలిపారు.ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు మాట్లా డుతూ పాఠశాలకు ఇంత గొప్ప పేరు రావడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ ఏ పోటీలలోనైనా విజయం ముఖ్యం కాదని, తమ ప్రతిభను ప్రదర్శించడం కోసం లభ్యమయిన వేదిక ముఖ్యమని ఇదే తమ విద్యార్థులకు బోధించామని అన్నారు.తమకు సహకరించి పాఠశాల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులకు, విద్యార్థినుల తల్లిదండ్రులకు ఆమె ధన్యవాదాలు తెలిపారు.

## నిబద్ధతతో పని చేస్తేనే విజయం వరిస్తుంది - వెంకట్ రెడ్డి

**నల్లగొండ అర్బన్, నవంబర్ 21 ప్రభాతవార్త**



మనం చేసే ప్రతి పని పట్ల నిబద్ధత ఉంటేనే తప ్ప అందులో విజయం సాధించలేమని చేతన స్కూల్ ప్రిని ్సపాల్ పుచ్చకాయల వెంకట్ రెడ్డి అన్నారు.మంగళవారం పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన నార్కట్‌పల్లి గ్రామ పంచాయితీ సిబ్బందికి గౌరవ పురస్కారాల అందజేత కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడారు.ఈ సందర్భంగా ముఖ్యఅతిధిగా పాల్గొన్న గ్రామ సర్పంచ్ దూదిమెట్ల స్రవంతి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ గ్రామ పంచాయితీ సిబ్బంది మరియు పాలక వర్గం సభ్యులు కలిసి సమన్వయంతో పని చేసి గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచగలుగుతున్నాయని, ఇదే విధంగా సమన్వయం తో ఉంటే అంతటా విజయం సాధించగలమని అన్నారు.వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ ఒక క్రికెట్ జట్టు గెలుపు పూర్తి దేశం యొక్క గెలుపు ఎలా అయితే జరుపుకుంటామో అదే విధంగా కార్మికుడు అలసత్వంతో ఉంటే భారత్ మొత్తం అలసత్వంతో ఉంటుందని జాగ్రత్తగా పని చేయాలని, ఒక విద్యార్థి విజయం తన విజయంతో పాటు కుటుంబం, మిత్రులు, బంధువులు, గురువుల విజయంగా తన పాఠశాల విజయంగా ఉండాలని అందుకు ప్రతి ఒక్కరూ విజయం కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో గ్రామ పంచాయితీ సిబ్బందికి వారి విశిష్ట సేవలకు గౌరవ పురస్కారాలను అందించారు.ఈ కార్యక్రమంలో పి.వి.ఆర్ చేతన హై స్కూల్ డైరెక్టర్ పుచ్చకాయల సునిత, జీస్మిన్, శ్రీనివాసులు, రాఘవేంద్ర, రఘుపతి రెడ్డి, మనోహర్, లక్ష్మీ, నాగలక్ష్మి, నవ్య, రేవతి, బిందు, మంజుల, వనజ తదితరులు పాల్గొన్నారు.

## అంతర్ కళాశాల ఫుట్‌బాల్ విజేత ఎన్.జి.కళాశాల

**నల్లగొండ అర్బన్, నవంబర్ 21 ప్రభాతవార్త**



ఎంజియు వేదికగా జరిగిన అంతర్ కళాశాల ఫుట్‌బాల్ పోటీలలో నాగార్జున ప్రభుత్వం డిగ్రీ కళాశాల ప్రథమ స్థానంలో గెలిచింది.గెలుపొందిన జట్టుకు రిజిస్ట్రార్ ఆచార్య అల్వాల రవి బహుమతిని ప్రధానం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు త్వరలో జరుగనున్న అంతర విశ్వవిద్యాలయాల పోటీలలో అత్యుత్తమ ప్రతిభ కనబరచాలని ఆకాంక్షించారు.తదుపరి అంతర్ విశ్వవిద్యాలయాల వెయిట్ లిఫ్టింగ్ పోటీలకు విశ్వవిద్యాలయం నుండి ప్రాతినధ్యం వహించబోయే విద్యార్థులను స్పోర్ట్స్ సెక్రటరీ ఉపేందర్ రెడ్డి, అభినందించారు.వెయిట్ లిఫ్టింగ్ విభాగంలో ఐ యు టి కి ఎంపికైన చరిత్ర విభాగం మొదటి సంవత్సరం విద్యార్థులు కావలి సింహాద్రి , పోలిశెట్టి ప్రశాంత్‌లను , ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ కే.అరుణప్రియ అభినందించారు.ఈ కార్యక్రమంలో డా॥దోమల రమేశ్, డా॥శ్రీనివాస్ రెడ్డి, డా॥రమావత్ మురళి,ఇతర కళాశాలల్లో పీడిలు, రామకృష్ణ, శ్రీనివాస్, షరీఫ్,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## కొడుకా నిన్ను చూడాలని ఉంది. ఈసారికూడా నాఓటు నీకే

### ..కంట తడిపెట్టిన వృధ్దురాలు

**మర్రిగూడ,21నవంబర్,ప్రభాతవార్త:**

ప్రచారం సందర్భంగా నారాయణపురం లచ్చమ్మగూడెం గ్రామానికి వచ్చిన మునుగోడు బిఆర్ఎస్ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డిని చూసి ఆ గ్రామానికి చెందిన గూడె ముత్తమ్మ (76) ప్రభాకర్‌రెడ్డితో వద్దకు వచ్చి ఆప్యాయంగా మాట్లాడుతూ నిన్ను చూడడానికే వచ్చాను కొడుకా అంటూ కంటతడి పెట్టారు. ఈ సారికూడా నాఓటు నీకే అన్నారు. వెంటనే స్పందించిన ఆయన ప్రచార వాహనం దిగి ఆమె వద్దకు చేరుకుని ఆమెను ఆప్యాయంగా దగ్గరకు తీసుకుని అమె గురించి అన్ని వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఆసరా పెన్షన్ వస్తుందా అంటూ అడిగారు.ఈ సారి తనను గెలిపించినట్లైయితే మరిన్ని సంక్షేమ పథకాలు అందజేస్తామని, గ్రామాన్ని అభివృద్ధి చేస్తానని,మీ సమస్యలు పరిష్కరిస్తామన్నారు.



# రైతులకు అండగా బిఆర్ఎస్ ప్రభుత్వం



బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి భాస్కర్‌రావు

మాడ్గులపల్లి, నవంబర్ 21 ప్రభాతవార్త

దేశానికి అన్నం పెట్టే రైతులకు ముఖ్యమంత్రి కెసిఆర్ నాయకత్వంలోని బిఆర్ఎస్ ప్రభుత్వం అండగా ఉంటుందని, రైతు సంక్షేమం కోసం పలు సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి అమలు చేసిందని మిర్యాలగూడ బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి నల్లమోతు భాస్కర్‌రావు అన్నారు. మంగళవారం మాడ్గులపల్లి మండలంలోని కుక్కడం, చింతలగూడెం, గండ్రవానిగూడెం, ఇస్కబాయిగూడెం, తోపుచర్ల, గున్‌రెడ్డిగూడెం, సీత్యాతండా, పుచ్చకాయలగూడెం, భీమనపల్లి, చర్లగూడెం, కల్వలపల్లి గ్రామాల్లో బిఆర్ఎస్ ఎన్నికల ప్రచారంలో భాగంగా నిర్వహించిన ప్రగతియాత్రలో అయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే భాస్కర్‌రావు గ్రామగ్రామాన సబ్బండవర్గాలు కోలాట నృత్యాలతో ఘన స్వాగతం పలికారు. అనంతరం భాస్కర్‌రావు మాట్లాడుతూ తెలంగాణ ఏర్పాటు అనంతరం సిఎం కెసిఆర్ నాయకత్వంలోని బిఆర్ఎస్ ప్రభుత్వం మిషన్‌కాకతీయ ద్వారా చెరువులను సంరక్షించి భూగర్భజలాలను పెంపొందించి పర్యావరణాన్ని పరిరక్షించడం జరిగిందన్నారు. రైతుబంధు, రైతుభీమా, రుణమాఫీ, 24గంటలు ఉచిత విద్యుత్, రైతులు, రైతు కూలీలకు బాసటగాని నిలిచిందన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు అలుగుబెల్లి అమరేందర్‌రెడ్డి, ఎంపిపి పోకల శ్రీవిద్యరాజు, జడ్‌పి కోఆప్షన్ సభ్యులు మహ్మద్ మోసిన్‌అలీ, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు పాలుట్ల బాబయ్య, మండల కో-ఆప్షన్ సభ్యులు షేక్.మౌలాలీ, పిఎసిఎస్ చైర్మన్ జేరిపోతుల రాములుగౌడ్, నాయకులు నిమ్మల నవీన్‌రెడ్డి, బట్టు అర్జున్‌రెడ్డి, సర్పంచులు అల్లుబెల్లి గోవింద్‌రెడ్డి, నిమ్మల గోవిందమ్మ, సుధాకర్, గడ్డమీది సైదులుయాదవ్, ఎంపిటిసి కత్తి కనకారెడ్డి, సత్యనారాయణశర్మ, కర్ర శ్రీనివాస్‌రెడ్డి, సీతారాంరెడ్డి, అంజిరెడ్డి, నాగేందర్, సంద్యాల సైదులు, వెంకటేష్, వల్లపుదాస్ యాకూబ్, షేక్ ఇమామ్‌అలీ తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు నాణ్యమైన విత్తనాలు, ఎరువులను విక్రయించాలి

జిల్లా వ్యవసాయాధికారి శ్రావణ్‌కుమార్

మిర్యాలగూడ, నవంబర్ 21 ప్రభాతవార్త

మిర్యాలగూడ డివిజన్‌లోని ఎరువులు, విత్తనాల అమ్మకం డీలర్లు ఈ-పాస్ మిషన్ల ద్వారా మాత్రమే విక్రయించాలని జిల్లా వ్యవసాయాధికారి పి.శ్రావణ్‌కుమార్ అన్నారు. మంగళవారం మిర్యాలగూడ పట్టణంలోని రైతుబంధువేదికలో మిర్యాలగూడ వ్యవసాయ సహాయ సంచాలకులు పోరెడ్డి నాగమణి అధ్యక్షతన నిర్వహించిన ఫర్టిలైజర్ల డీలర్ల డివిజన్‌స్థాయి సమావేశంలో అయన మాట్లాడుతూ డీలర్లు ఎప్పటికప్పుడు స్టాక్ రిజిస్టర్లలో నిల్వ ఉన్న ఎరువుల వివరాలను పొందుపర్చాలన్నారు. గోదాములో ఉన్న నిల్వలు ఈ-పాస్ మిషన్‌తో సరి చూసుకోవాలని సూచించారు. ప్రతి రోజు ఎరువుల అమ్మకం, కొనుగోలు వివరాలను సంబంధిత మండల వ్యవసాయాధికారికి సమర్పించాలన్నారు. నాణ్యమైన విత్తనాలు, ఎరువులు, క్రిమిసంహారక మందులు మాత్రమే రైతులకు విక్రయించాలన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయాధికారులు కళ్యాణ్‌చక్రవర్తి, ధీరావత్ సైదానాయక్, అర్పన, రుషింద్రమణితో పాటు హోల్‌సెల్ డీలర్లు రాంమూర్తి, హరిబాబు తదితరులు పాల్గొన్నారు.



## పోలింగ్ నిర్వహణపై పిఓ, ఏపిఓలకు సమగ్ర శిక్షణ



మిర్యాలగూడ, నవంబర్ 21 ప్రభాతవార్త

సాధారణ అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా పోలింగ్ పకడ్బందీగా నిర్వహించేందుకు చేపట్టాల్సిన విధి విధానాలపై మంగళవారం స్థానిక కెఎన్ఎం డిగ్రీకళాశాలలో పిఓ,ఏపిఓలకు శిక్షణ తరగతులను నిర్వహించారు. ఈ సందర్భంగా మాస్టర్ ట్రైనర్ గుడపాటి కోటయ్యయాదవ్ పోలింగ్ నిర్వహణకు బూత్‌లలో చేపట్టాల్సిన విధా నాలపై వివరించారు. పోలింగ్ కేంద్రాలకు చేరుకున్న సిబ్బంది మాక్ పోలింగ్ ఈనెల 30న 5:30గంటలకు నిర్వ హించాల్సి ఉంటుందని, అన్ని పార్టీల ఏజెంట్ల సమక్షంలో ఈ కార్యక్రమ నిర్వహించాలని మాస్టర్ ట్రైనర్ తెలిపారు. వివి ప్యాట్లును ఏర్పాటు చేయడం, తప్పులు దొర్లితే ఏ విధంగా సరి చేయాలి అనే అంశంపై పూర్తిగా వివరించారు. బూత్‌లలో ఓటరు ఓటే వేసేందుకు కల్పించాల్సిన సౌకర్యాలపై, అనుసరించాల్సిన విధానంపై అవగాహన కల్పించారు. టెస్ట్ ఓటు, టెండర్ ఓటు, చాలెంజింగ్ ఓటు ప్రక్రియను ఏ విధంగా అనుసరించాలనే విధానంపై వివరించారు. ఎలాంటి పొరపాట్లు లేకుండా ఎన్నికల నిర్వహణను పూర్తి చేయాలన్నారు.

**శిక్షణ తరగతులను తనిఖీ చేసిన పరిశీలకులు..**

పోలింగ్ నిర్వహణపై పిఓ, ఏపిఓలకు నిర్వహిస్తున్న శిక్షణ తరగతులను మంగళవారం సాధారణ పరిశీలకులు అవినాష్ చంపావత్(ఐఎఎస్), పోలీస్ పరిశీలకులు వినీత్‌ఖన్నా(ఐపిఎస్)లు పరిశీలించారు. శిక్షణ కార్యక్రమం తీరును పరిశీలించి ఎన్నికల నిర్వహణ సక్రమంగా అమలయ్యేందుకు తగు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ రిటర్నింగ్ అధికారి, ఆర్డీఓ బి.చెన్నయ్య, మిర్యాలగూడ డిఎస్‌పి పి.వెంకటగిరి, అసిస్టెంట్ రిటర్నింగ్ ఆఫీసర్లు హరిబాబు, జవహర్‌లాల్, శిక్షకులు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్‌బిఆర్ ఫౌండేషన్ చైర్మన్ సిద్ధార్థ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం

దామరచర్ల(మిర్యాలగూడ)నవంబర్ 21 ప్రభాతవార్త

బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి నల్లమోతు భాస్కర్‌రావు గెలిపించాలని దామరచర్ల మండలకేంద్రంలో బిఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, నాయకులతో కలిసి ఎన్‌బిఆర్ ఫౌండేషన్ చైర్మన్ నల్లమోతు సిద్ధార్థ మంగళవారం ఇంటింటికి వెళ్లి ఎన్నికల ప్రచారం చేశారు. దామరచర్ల మండలంలో చేసినటువంటి వివిధ అభివృద్ధి పనులు, పలు ప్రజాసంక్షేమ పథకాల అమలు గురించి వివరించారు. బిఆర్ఎస్ ఎన్నికల మేనిఫెస్టోలోని అన్ని అంశాలు సిఎం కెసిఆర్ నేతృత్వంలోని రానున్న బిఆర్ఎస్ ప్రభుత్వంలో అమలు చేయడం జరుగుతుందన్నారు. ప్రజలందరి ఆశీర్వాదంతో కారు గుర్తుకు ఓటేసి ఎమ్మెల్యే అభ్యర్థి భాస్కర్‌రావును భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎఎంసి వైస్‌చైర్మన్ కుందూరు వీరకోటిరెడ్డి, మండల బిఆర్ఎస్ ప్రధానకార్యదర్శి వెంకటేశ్వర్లుగౌడ్, ఎంపిటిసి సోము సైదిరెడ్డి, సీనియర్ నాయకులు పెద్ద కోటిరెడ్డి, కో-ఆప్షన్ సభ్యుడు నాగుల్‌మీర, గుగులోతు వీరబాబు, పడిగెపాటి శ్రీనివాస్‌రెడ్డి, నాగిరెడ్డి, బాల సత్యనారాయణ, బైరం గోపి, కొండారపు బ్రదర్స్, రఫీ, నీరుకంటి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



మిర్యాలగూడ వార్త

## భాస్కర్‌రావును గెలిపించాలని ఎంపిపి ఇంటింటి ప్రచారం



కొత్తగూడెం(మిర్యాలగూడరూరల్), నవంబర్ 21 ప్రభాతవార్త

నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండి మిర్యాలగూడ సమగ్రాభివృద్దే ధ్యేయం పనిచేస్తున్న మిర్యాలగూడ బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి నల్లమోతు భాస్కర్‌రావును అత్యధిక మెజార్టీతో గెలిపించాలని మిర్యాలగూడ ఎంపిపి నూకల సరళహన్మంతరెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని కొత్తగూడెం గ్రామంలో బిఆర్ఎస్ అభ్యర్థి భాస్కర్‌రావు గెలుపు కోసం సర్పంచ్ మద్దెల శ్రీలతవిక్టర్‌తో కలిసి ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సబ్బండవర్గాల సంక్షేమం బిఆర్ఎస్ పాలనలో సాధ్యమవుతుందని, ఈనెల 30న జరిగే ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటేసి ఎమ్మెల్యేగా భాస్కర్‌రావును భారీ మెజార్టీ గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధానకార్యదర్శి పిపికె ప్రసాద్, గ్రామ అధ్యక్షులు మంగ్యానాయక్, మేక ఆనంద్, వార్డు సభ్యులు ఎర్రబెల్లి కిరణ్, మైనంపాటి సురేందర్‌రెడ్డి, కందిమళ్ల సందీప్‌రెడ్డి, బిఆర్ఎస్ శ్రేణులు షేక్ నాగిన్‌బాబా, మేక అశోక్, నరేందర్, వెంకటేష్, మద్దెల జానయ్య పాల్గొన్నారు.

## ఇంటింటి ప్రచారంలో దూసుకపోతున్న బిఆర్ఎస్



మిర్యాలగూడ, నవంబర్ 21 ప్రభాతవార్త

అసెంబ్లీ ఎన్నికల సమయం దగ్గరపడుతుండడంతో మిర్యాలగూడ నియోజకవర్గ వ్యాప్తంగా బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి నల్లమోతు భాస్కర్‌రావు ఆదేశాల మేరకు కార్యకర్తలు, నాయకులు ఇంటింటి ప్రచారంలో నిమగ్నమై ప్రజల్లోకి దూసుకపోతున్నారు. మిర్యాలగూడ నియోజకవర్గంలో నల్లమోతు భాస్కర్‌రావు హయంలో జరిగిన అభివృద్ధి ముఖ్యమంత్రి కెసిఆర్ నాయకత్వంలో బిఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేసిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలతో పాటు బిఆర్ఎస్ పార్టీ 2023 మ్యానిఫెస్టోను ప్రజల్లోకి తీసుకెళ్లి కారుగుర్తుకు ఓటేసి గెలిపించాలని బిఆర్ఎస్ మైనార్టీ నాయకులు షేక్ చాంద్‌పాషా, మైనార్టీ నాయకులు హబీబ్, మౌజంఅలీ, ఖలీల్‌ఉమర్‌లు అన్నారు. మంగళవారం పట్టణంలోని 31వ వార్డులో ఎమ్మెల్యే భాస్కర్‌రావు విజయం కోరుతూ ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు సంతోష్, నక్కా వెంకన్న, రఫీ, బత్తిని సాయిప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## కేటిఆర్ రోడ్‌షోను విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు

-బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి భాస్కర్‌రావు



మిర్యాలగూడ, నవంబర్ 21 ప్రభాతవార్త

భారత రాష్ట్ర సమితి కార్యనిర్వాహక అధ్యక్షుడు కల్వకుంట్ల తారక రామారావు రోడ్‌షో కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేసిన బిఆర్ఎస్ కార్యకర్తలకు, అభిమానులకు బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి నల్లమోతు భాస్కర్‌రావు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ నియోజకవర్గంలోని మిర్యాలగూడ పట్టణంతో పాటు మాడ్గులపల్లి, వేములపల్లి, మిర్యాలగూడ, దామరచర్ల, అడవిదేవులపల్లి మండలాల నుండి భారీగా తరలివచ్చి కేటిఆర్ రోడ్‌షోలో వేలాదిగా పాల్గొన్న ప్రతి ఒక్కరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. మిర్యాలగూడ నియోజకవర్గంలోని బిఆర్ఎస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, మహిళలు, యువకులు, రైతులతో పాటు పార్టీ అనుబంధ విభాగాల అధ్యక్ష, కార్యదర్శులకు కృతజ్ఞతలు తెలిపారు.

## ఆరు గ్యారెంటీలతో సకల జన సంక్షేమం

**దొరలను గద్దె దింపాల్సిందే**

**నిస్వార్ధ పరుడు కూనంనేనిని గెలిపించండి**

**సీపీఐ గెలుపే లక్ష్యంగా పనిచేయండి**

**పాల్వంచ, కొత్తగూడెం, సుజాతనగర్‌లో సీపీఐ, కాంగ్రెస్ భారీ రోడ్‌షో.. పోటెత్తిన జనం**

**హాజరైన పొంగులేటి, తుమ్మల, కూనంనేని**

**కొత్తగూడెం, నవంబర్ 21 – ప్రభాతవార్త:**

ఆరు గ్యారెంటీలతో రాష్ట్రంలోని సకల జనులకు సంక్షేమ ఫలాలు అందనున్నాయని కాంగ్రెస్, సీపీఐ నాయకులు తెలిపారు. రైతుకు గిట్టుబాటు, మహిళలకు సంక్షేమం, యువతకు ఉపాధి కాంగ్రెస్ మిత్ర పక్షాల గెలుపుతోనే సాధ్యమవుతుందని వారుర తెలిపారు. కొత్తగూడెం సీపీఐ అభ్యర్థి కూనంనేని సాంబశివరావు విజయాన్ని కాంక్షిసూనత కాంగ్రెస్ నాయకులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, కూనంనేని సాంబశివరావులు మంగళవారం పాల్వంచ, కొత్తగూడెం, సుజాతనగర్‌లో రోడ్‌షో నిర్వహించారు. రోడ్‌షోకు భారీగా జనం తరలి వచ్చారు. ప్రధాన కూడళ్లు జనసంద్రాన్ని తలపించాయి. ఈ సందర్భంగా పొంగులేటి మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లో ప్రధానమైన ఆరు హామీలను నెరవేరుస్తామని అన్నారు. ప్రతీ మహిళ ఖాతాలో ప్రతీ నెల రూ.2500 జమ చేస్తామని, ప్రతీ మహిళకు బస్సులో ఉచిత ప్రయాణం కల్పిస్తామన్నారు. రూ.500కే గ్యాస్‌సిలిండర్ అందిసానతమన్నారు. రైతు భరోసా పేరుతో రూ.15 వేల పెట్టుబడి సాయం అందించడంతో పాటు కౌలు రైతులకు రూ.12 వేలు అందిస్తామని అన్నారు. ధాన్యం గిట్టుబాటు ధరకు రూ.500 అధనంగా కలిపి ఇస్తామని పొంగులేటి చెప్పారు. కాంగ్రెస్, సీపీఐ ఇప్పుడు వేరు కాదని, సాంబశివరావు, తుమ్మల, నేను ముగ్గురం ఒక్కటేనని పార్టీ నిర్ణయాలు గెలుపు కోసం మూడు చోట్ల పోటీ చేస్తున్నామని అన్నారు. తుమ్మల మాట్లాడుతూ... రాష్ట్రంలో ఉన్న అరాచక పాలనకు అంతం పలకాలన్నారు. సీతారామా ప్రాజెక్టుతో ఈ ప్రాంతం మొత్తం సస్యశ్యామలం కానుందని, సీతారామా పూర్తి చేసుకోవాలంటే కాంగ్రెస్ అధికారంలోకి రావాలని ఆయన కోరారు. 118 నియోజక వర్గాల్లో కాంగ్రెస్ పార్టీకి సీపీఐ పార్టీ ఓట్లు వేస్తుందని, ఇక్కడ కూడా కంకి కొడవలి గుర్తుకు ఓటు వేస్తే చేతి గుర్తుకు వేసినట్లేనని అన్నారు. సాంబశివరావు నాలుగు దశాబ్దాలుగా రాజకీయాల్లో ఉన్న నిస్వార్ధ పరుడని, నిరంతరం ప్రజల కోసం పాటుపడుతున్న వ్యక్తి అన్నారు. అధికార పక్షానికి ఓటేస్తే అది దొరల గడికి చేరుతుందని, కంకికొడవలికి ఓటేస్తే అది హస్తం గురునతకు పడినట్లేనని అన్నారు. అభ్యర్థి కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ... ఈ ప్రాంతాభివృద్ధికి తాను ఎల్లప్పుడు కృషి చేశానని, కాంగ్రెస్, సీపీఐ గెలుపు ఈ రాష్ట్రంలో గొప్ప మలువునకు కారణం అవుతుందని, ప్రతీ ఇంటికి సంక్షేమం చేరుతుందన్నారు. కంకి కొడవలి గుర్తుకు ఓటేసి గెలిపించి తద్వారా కాంగ్రెస్ అధికారంలోకి వచేనచలా ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ, కాంగ్రెస్, సీపీఎం, టీడీపీ, టీజేఎస్ నాయకులు పాల్గొన్నారు.





# సంక్షేమ పథకాలే నన్ను గెలిపిస్తాయి

**- మూడోసారి కేసీఆర్ సీఎం కావడం ఖాయం : వనమా**

**- బీఆర్ఎస్ అభ్యర్థి వనమాకు ప్రజలు బ్రహ్మరథం**



**కొత్తగూడెం, నవంబర్ 21 – ప్రభాతవార్త:**

సీఎం కేసీఆర్ ఆధ్వర్యంలో అందిస్తున్న ప్రతీ ఇంటికో పథకమే తిరిగి నన్ను ఈ ఎన్నికల్లో గెలిపిస్తుందని కొత్తగూడెం శాసనసభ్యుడు వనమా వెంకటేశ్వరరావు అన్నారు. మంగళవారం నియోజకవర్గంలోని లక్ష్మీదేవిపల్లి మండలంలో ఉన్న అనిశెట్టిపల్లి, లాలుతండా, సీతారాంపురం, కొత్తూరు, బావోజీతండా, గట్టుమల్ల, మున్యాతండా, దూదియాతండా, పెద్దతండా, రేగళ్ల ప్రాంతాల్లో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో ఆయన విస్తృతంగా పర్యటించి ప్రసంగించారు. సీఎంకేసీఆర్ ఏ రాష్ట్రంలో అమలు చేయని విధంగా తెలంగాణలో ప్రతీ కుటుంబానికి ఒక పథకం అందే విధంగా రూపకల్పన చేసి అమలుపరుస్తునర్నారని అన్నారు. ప్రజలు ఈ పథకాల విషయంలో సంతృప్తిగా ఉన్నారని, ప్రభుత్వ పథకాలే బీఆర్ఎస్ ప్రభుత్వానికి మళ్లీ అండగా నిలుస్తాయని అన్నారు. ప్రతీ ఇంటికో పథకం ద్వారా ప్రరజల్లో కేసీఆర్‌పై అపార నమ్మకం కలిగిందని అన్నారు. ఎన్నికల సమయంలో తప్పనిసరిగా వారికి ప్రజలు గుణపాఠం చెప్పాలని వనమా వెంకటేశ్వరరావు అన్నారు. నిరంతరం ప్రజల్లో ఉంటూ ప్రజా సంక్షేమం కోసం, ప్రజా సమస్యల పరిష్కారం కోసం పరితపించే తనలాంటి వాళ్లని ఆదరించాలని అభ్యర్థించారు. ఎన్నికల సమయంలో వచ్చిపోయే వాళ్లని పట్టించుకోవాల్సిన అవసరం లేదని, ప్రజలు ఎల్లప్పుడు అందుబాటులో ఉండే నాయకుడిని ఎన్నుకోవాలని అన్నారు. కొత్తగూడెం నియోజకవర్గాన్ని నాలుగు దశాబ్దాలుగా ఎంతో అభివృద్ధి చేశానని, మరోసారి అవకాశం కల్పిస్తే ఆదర్శంగా తీర్చిదిద్దుతానని అన్నారు. ఇప్పటి వరకు ఎవరికైనా అందని సంక్షేమ పథకాల విషయంలో తనవంతు కృషి చేసి అందరికీ అందేలా చూస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎడవల్లి కృష్ణ, జెడఈప్ప వైస్ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్‌రావు, ఎంపీపీ భూక్యా సోనా, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు పాల్గొన్నారు.



**– అడుగడుగునా వనమాకు నీరాజనం**

అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా నియోజకవర్గ పరిధిలో లక్ష్మీదేవిపల్లి మండలంలోని అనిశెట్టిపల్లి, లాలుతండా, సీతారాంపురం, కొత్తూరు, బావోజీతండా, గట్టుమల్ల, మున్యాతండా, దుదియా తండా, పెద్ద తండా, రేగళ్ల గ్రామాల్లో పర్యటించిన వనమా వెంకటేశ్వరరావుకు ప్రరజలు, మహిళలు పెదనద ఎత్తున ఎదురేగి నిరాజనం పలికారు. యువకులు, పార్టీ శ్రేణులు ఎమ్మెల్యేపై పూల వర్షం కురిపిస్తూ సాదరంగా గ్రామాల్లోకి స్వాగతం పలికారు. బీఆర్ఎస్ తరపున మరోసారి బరిలో నిలిచిన ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావును ఆప్యాయంగా పలకరిస్తు మహిళలు నువ్వే రావాలి... వనమా కావాలి... అంటూ నినాదాలు చేశారు. వనమా పర్యటన ఆధ్యాంతం జన సందోహం మధ్య కొనసాగింది.

## సూర్యాపేట వార్త

## టంగుటూరులో ఫ్లాగ్ మార్చ్




**ఆలేరు, నవంబర్ 21, ప్రభాతవార్త:**

ఆలేరు మండల కేంద్రం టంగుటూరు గ్రామంలో మంగళవారం రోజున ఆలేరు సర్కిల్ ఇన్స్పెక్టర్ వెంకటశ్రీను ఆధ్వర్యంలో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. అనంతరం ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఓటరు అవగాహన చైతన్యం, నిజాయితీగా ఓటు వేద్దాం ప్రజా సమస్యని కాపాడుకుందాం, టోల్ ప్రీ నెంబర్ 1950, ఎన్నికల అధికారుల పిర్యాదుల సమాచారం సంప్రదించాలని కోరారు. సివిజిల్ ఆప్ ను డౌన్లోడ్ చేసుకుని ఎన్నికల కోడ్ ఉల్లంఘన పిర్యాదు చేయవచ్చని అన్నారు. ఎన్నికలు శాంతియుతంగా జరగాలని, ప్రజలు ధైర్యంగా ఓటు హక్కును వినియోగించాలని ఎస్ఐ కోరారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్ నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబ సభ్యులకు ఆర్థిక సాయం అందజేత



**నూతనకల్, నవంబర్ 21, ప్రభాతవార్త:**

మండల పరిధిలోని తాళ్లసింగారం గ్రామానికి చెందిన ముశం సావిత్రమ్మ అనారోగ్యంతో మరణించారు. మంగళవారం మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించి తుంగతుర్తి శాసనసభ్యులు డాక్టర్ గాదరి కిషోర్‌కుమార్ ఆదేశాల మేరకు గ్రామసర్పంచ్ చూడి లింగారెడ్డి 50 కేజీల బియ్యం పన్నాల సైదిరెడ్డి ఐదు వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో యస్ఎంసీ చైర్మన్ మడ్డి ఉప్పలి, వార్డు మెంబర్ చౌగాని యాదగిరి బీఆర్ఎస్ నాయకులు గుండు లింగయ్య, చౌగాని లింగయ్య, చూడి రాఘవరెడ్డి, చౌగాని వెంకటేశ్వర్లు, పల్సా శ్రీహరి, వాడపల్లి వెంకన్న, రంగారెడ్డి మల్లారెడ్డి, రమేస్, వెంకన్న, సైదులు, తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల నియమావళిపై అవగాహన కార్యక్రమం

**మోతె, నవంబర్ 21, ప్రభాతవార్త:**

ప్రతి ఒక్కరూ ఎన్నికల నియమాలను ఖచ్చితంగా పాటించాలని ఎస్ఐ డి. వెంకటేశ్వర్లు తెలిపారు. మంగళవారం మండల పరిధిలోని రాంపురం తండా, అన్నారుగూడెం గ్రామాల్లో ఎన్నికల నియమావళిపై అవగాహన కల్పించారు. పోలీస్ కళాబృందం ఆటపాటలతో ఎన్నికల నియమావళిపై అవగాహన కల్పించారు. ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని, ఎన్నికల పేరుతో వివాదాలకు పాల్పడోద్దని, ప్రతి ఒక్కరు ఓటు హక్కును స్వచ్ఛందంగా వినియోగించుకోవాలన్నారు. ఎవరైనా నియమావళిని ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.



# అభివృద్ధి చేస్తా ఆశీర్వదించండి

....కేంద్ర నిధులతో నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తా

...బిజెపి అభ్యర్థి చలమల కృష్ణారెడ్డి

చండూరు,21నవంబర్, (ప్రభాతవార్త):

ఈ నెల 30న జరుగనున్న ఎన్నికల్లో బిజెపి అభ్యర్థిగా నన్ను గెలిపిస్తే కేంద్ర ప్రభుత్వ నిధులతో నియోజకవర్గాన్ని అన్ని విధాల అభివృద్ధి చేయడానికి కృషి చేస్తానని మునుగోడు ఎమ్మెల్యే అభ్యర్థి చలమల కృష్ణారెడ్డి హామీ ఇచ్చారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మండలంలోని బోడంగిపర్తి, శిర్దపల్లి, ఉడతలపల్లి, పడమటితాళ్లపల్లి , తాస్కారిగూడెం గ్రామాలలో విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మునుగోడు నియోజకవర్గం వెనుకబాటుకు కాంగ్రెస్ ,బిఆర్ఎస్ పాలకులే కారణం అన్నారు. గ్రామాలకు సరైన రవాణా సౌకర్యాలు కూడా లేవని, నన్ను గెలిపిస్తే రోడ్ల నిర్మాణానికి కృషి చేస్తానని అన్నారు. కుల వృత్తులకు ప్రోత్సాహం, యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని భరోసా ఇచ్చారు. కేంద్ర ప్రభుత్వం మునుగోడుపై ప్రత్యేక దృష్టి పెట్టిందన్నారు. బిజెపిని గెలిపిస్తే 400లకే సిలిండర్,పేదలకు నాణ్యమైన విద్య, వైద్యం అందిస్తామన్నారు. నియోజకవర్గంలో అసంపూర్తిగా ఉన్న సాగునీటి



ప్రాజెక్టులు పూర్తి చేస్తామని చలమల హామీఇచ్చారు.ఒక్కసారి అవకాశం ఇవ్వండి అభివృద్ధి చేసి చూపిస్తానని ,తాను పదవులకోసం రాలేదని ప్రజల బతుకులు మార్చడానికి వచ్చానని, కమలం పువ్వు గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ జిల్లా నాయకులు కాసాల జనార్ధన్ రెడ్డి, వరికుప్పల గిరి, కట్కూరి రామలింగయ్య,బరిగెల లింగస్వామి, ఆవుల అశోక్, మనోహర్, వంగూరి యాదయ్య,పాలకూరి నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

# కేటిఆర్ రోడ్‌షోను జయప్రదం చేయాలి

– బండ పురుషోత్తంరెడ్డి

మునుగోడు నవంబర్ 21 ప్రభాతవార్త

నేడు ఉదయం 11 గంటలకు చౌటుప్పల్‌లో జరిగే ఐటి,మున్సిపల్ శాఖమంత్రి,బిఆర్ఎస్ వరి్కంగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు రోడ్‌షోను జయప్రదం చేయాలని బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు బండ పురుషోత్తంరెడ్డి అనా్నరు.మంగళవారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మునుగోడు బిఆర్ఎస్ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి విజయాన్ని కాంక్షిస్తూ చౌటుప్పల్‌లో జరిగే కెటిఆర్ రోడ్ షోకు భారీగా ప్రజలు,పార్టీ ప్రజాప్రతిని ధులు,కార్యకర్తలు,నాయకులు తరలి రావాలని పిలుపునిచ్చారు.

# ప్రత్యేక బస్సులు ఏర్పాటు

నడిగూడెం, నవంబర్ 21 ప్రభాతవార్త:

కార్తీక మాసం సందర్భంగా ప్రతి సోమవారం పంచారామాలు, కార్తీక పౌర్ణమి సందర్భంగా అరుణాచలంగిరి ప్రదర్శనకు ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేస్తున్నట్లు కోదాడ డిపో మేనేజర్ డి.శ్రీహర్ష తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. వివరాలకు 7382833498, 9573953143 మొబైల్ నెంబర్‌లకు ఫోన్ చేసి సంప్రదించవచ్చు అన్నారు.

# కూసుకుంట్ల గెలుపుకోసం కుటుంబ సభ్యుల ముమ్మర ప్రచారం

మర్రిగూడ,21నవంబర్,(ప్రభాతవార్త):

మునుగోడు నియోజకవర్గ అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేస్తున్న బిఆర్ఎస్ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి గెలుపుకోసం ఆయన కుటుంబ సభ్యులు మంగళవారం మర్రిగూడ మండల కేంద్రంలో స్థానిక మండల నాయకులతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా గడగడపకు వెళ్లి కారు గుర్తుకు ఓటు వేసి కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డిని గెలిపించాలని ఆయన సతీమణి కూసుకుంట్ల అరుణ, కోడలు స్రవంతి,కూతురు రమ్య ఓటర్లను ఓట్లు అభ్యర్థించారు. బిఆర్ఎస్ పార్టీ ప్రవేశపెట్టిన మెనిఫెస్టోలోని పథకాలను వివరిస్తూ వారు ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన సతీమణి అరుణ మాట్లాడుతూ కుటుంబ సభ్యులకంటే ప్రజలకోసం తన సమయాన్ని కేటాయించి వారి బాగోగులు చూస్తూ వారి సమస్యలకు ప్రాధాన్యత ఇస్తున్నారని , అలాంటి మంచి వ్యక్తిని మరోసారి నియోజకవర్గ ప్రజలు ఆదరించి గెలిపించాలని , నియోజకవర్గాన్ని మరింతగా అభివృద్ధి చేసుకోవడానికి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మర్రిగూడ సర్పంచ్ నల్ల యాదయ్య గౌడ్, తోటకూరి శంకర్, జెడ్పీటిసి పాశం సురేందర్‌రెడ్డి, కొనుగోటి



రామారావు,టౌన్ అధ్యక్షులు రాపోలు యాదగిరి, బచ్చు రామకృష్ణ, కొలుకులపల్లి యాదయ్య, కొండూరు మాజి సర్పంచ్ ఉడుగు అంజనమ్మ, పగడాల రఘు, అరకోటి వెంకటేశ్వర్లు,మహిళలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ నుండి బిజెపిలోకి చేరికలు

నాంపల్లి,21నవంబర్,(ప్రభాతవార్త):



మండలంలోని వడ్డేపల్లి గ్రామంలో బిఆర్ఎస్ పారీని వీడి పలువురు బిజెపి అభ్యర్థి చలమల కృష్ణారెడ్డి సమక్షంలో మంగళవారం బిజెపి పార్టీలో చేరారు. పార్టీలో చేరినవారిలో వడ్డేపల్లి మాజి సర్పంచ్ వట్టికోటి సుధాకర్ , చాపల యాదయ్య, గోవు సత్తయ్య, కొత్తగొళ్ల నరసింహ, వట్టికోటి యాదయ్య, కాటిక కోటేష్,తదితరులు ఉన్నారు.

# మల్లన్న గెలుపుకై ముమ్మర ప్రచారం

మునగాల, ప్రభాతవార్త :

బీఆర్ఎస్ అభ్యర్థి బొల్లం మల్లయ్య యాదవ్‌ను గెలిపించాలని మునగాల మండల కేంద్రంలో మంగళవారం ముమ్మర ప్రచారం నిర్వ హించారు. ఈ సందర్భంగా అభ్యర్థి గుర్తుతో గడపగడపకు తిరుగుతూ ఓటర్లను చైతన్య పరచడం జరిగింది. బీఆర్ఎస్ చేపట్టిన సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికి అందుతున్నాయని, దానిని గుర్తు పెట్టుకోనైనా మరోమారు బీఆర్ఎస్ పార్టీని గెలిపించాల్సి న బాధ్యత ఉందన్నారు. కోదాడలో బొల్లం మల్లయ్యయాదవ్‌ను ఓడించడానికి పలువురు నాయకులు చేస్తున్న కుట్రలకు బుద్ధి చెప్పాలంటే గెలిపించి చూపాల్సి న బాధ్యత బీఆర్ఎస్ పార్టీ ప్రతి కార్యకర్త, నాయకులపై, అభిమానులపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు ఉదుం కృష్ణ, ఎల్.పి.రామయ్య, బంగారు సత్యం, బత్తిని చంద్రం, వల్లోజు కుమార్, నర్సింహారావు, సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

# శోభమ్మకు నివాళులు అర్పించిన మనోజ్

నల్లగొండ అర్బన్, నవంబర్ 21 ప్రభాతవార్త



నార్కట్‌పల్లి పట్టణంలోని 2వ వార్డుకు చెందిన జనిగె శోభమ్మ అనారోగ్యంతో అకాల మరణం చెందగా చిరుమర్తి చేయూత ఫౌండేషన్ చైర్మన్ చిరుమర్తి మనోజ్ కుమార్, వార్డు సభ్యులు పుల్లెంల మహేశ్‌తో కలిసి ఆమె మృతదేహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించి ఆమె మృతి పట్ల సంతాపం తెలుపుతూ వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. వారికి మనోధైర్యాన్ని కలిగించి అంతిమ యాత్రలో పాల్గొన్నారు.

# ప్రచారంలో దుసుకుపోతున్న బీజేపీ అభ్యర్థి కీర్తిరెడ్డి

భూపాలపల్లి, నవంబర్21, ప్రభాతవార్త

భూపాలపల్లి నియోజక వర్గ బీజేపీ అభ్యర్థి చందుపట్ల కీర్తిరెడ్డి ఎన్నికల ప్రచారంలో దుసుకుపోతున్నారు. భూపాలపల్లి నియోజక వర్గంలోని చిట్యాల, రేగొండ, టేకుమట్ల, గణపురం, శాయంపేట, మొగుళ్లపల్లి, గోరికొత్తపల్లి, భూపాలపల్లి మండలాలలో తనదైన శైలిలో బీజేపి భరోసా యాత్ర పేరుతో గ్రామాల్లో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తూ కేంద్రంలోని బీజేపి ప్రభుత్వం, నరేంద్రమోడి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరిస్తూ తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి వస్తే సకల జనుల సౌభాగ్య తెలంగాణగా మార్చుతామని పేర్కొంటూ ప్రచారం నిర్వహిస్తుండటంతో ప్రజల నుండి మంచి స్పందన లభిస్తున్నది. నియోజక వర్గంకు చెందిన నాయకులు, కార్యకర్తలు, అధికంగా మహిళలు తోడు వస్తుండటంతో ప్రచారంను ముమ్మరం చేశారు. అదే విధంగా భూపాలపల్లి సింగరేణి కార్మిక వాడలతో పాటు గనులు, డిపార్ట్‌మెంట్‌లలో బీఎంఎస్ బ్రాంచి వైస్ ప్రసిడెంట్ అప్పాని శ్రీనివాస్, ఇతర కార్మిక నాయకులతో కలిసి ప్రచారం నిర్వహిస్తుండటంతో పాటు కార్మిక వాడలలో నారీ బేరి కార్యక్రమంను నిర్వహించగా అత్యధికంగా మహిళలు హాజరై మహిళ ఎంఎల్ఎగా గెలిపిస్తామని భరోసా ఇవ్వటం జరుగుతున్నది. ఈనెల 30న జరిగే సార్వత్రిక ఎన్నికల్లో భూపాలపల్లి నియోజక వర్గం నుండి కమలం పువ్వు గుర్తుపై పోటీ చేస్తున్న తనను అత్యధిక మెజార్టీతో గెలిపించి అభివృద్ధి చేసేందుకు అవకాశం కల్పించటంతో పాటు బీసీ సీఎంను చేసేందుకు అవకాశం కల్పించాలని కోరుతున్నారు. ఎస్సీ వర్గీకరణ విషయంలో పీఎం నరేంద్రమోదీ స్పష్టమైన హామీ ఇచ్చినందున ఆ వర్గంకు చెందిన ఓటర్లు బీజేపిని గెలిపించాలని కోరుతున్నారు.



# మూడవ సారి సీఎం కేసిఆర్

చరిత్ర సృష్టించడం ఖాయం

సీఎం కేసిఆర్ మైనార్టీలకు పెద్ద పీట

ఆత్మీయ సమ్మేళనంలో హోం మంత్రి మహమూద్ అలీ

భూపాలపల్లి, నవంబర్21, ప్రభాతవార్త



సీఎం కేసిఆర్ ముస్లీం, మైనార్టీలు పెద్ద పీట వేసి నందున మూడవసారి ముచ్చటగా సీఎం కావటం ఖాయమని తెలంగాణ రాష్ట్ర హోంమంత్రి మహమూద్ అలీ అన్నారు. భూపాలపల్లి జిల్లా కేంద్రంలో మంగళవారం జరిగిన ముస్లీం, మైనార్టీల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమంలో రాష్ట్ర హోం శాఖ మంత్రి మహమూద్ అలీ, ఎంఎల్సీ బస్వరాజు సారయ్య, భూపాలపల్లి నియోజక వర్గ అభ్యర్థి గండ్ర వెంకటరమణారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 60 ఏళ్ల పాలనలో కాంగ్రేస్ ప్రభుత్వం మైనార్టీల కోసం చేసింది ఏమి లేదని, ముస్లీంలు అంటే ఓల్డ్ సిటీ అనే ముద్ర వేసిన పార్టీలకు పక్కన పెట్టాల్సి న సమయం ఆసన్నమైందన్నారు. సీఎం కేసిఆర్ అధికారంలోకి వచ్చిన అనంతరం ముస్లీంలకు పెద్దపీట వేసి అనేక పథకాలను అమలు చేయటం జరిగిందని అన్నారు. ముస్లీంల కోసం రెసిడెన్షియల్ పాఠశాలలు, కళాశాలలు, షాదీముబారక్ వంటి అనేక పథకాలను అమలు చేశారని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో వేలాది మంది ముస్లీం, మైనార్టీలు హాజరయ్యారు.

# అల్పపీడనంతో అన్నదాతల్లో గుబులు



చేతికొచ్చిన పంటపై రైతులు ఆందోళన

**నేరేడుచర్లటౌన్ నవంబర్ 21 ప్రభాతవార్త**

అల్పపీడనంతో మబ్బులతో కూడిన వాతావరణం నెలకొనడంతో చేతికొచ్చిన వరి పంటపై అన్నదాతలు గుబులు చెందుతున్నారు. రైతులు ఆరుగాలం శ్రమి ంచి పండించిన పంట చేతికొచ్చే సమయంలో వాతావరణంలో మార్పు రావడంతో ఇంటికి చేరుతుందా లేదా అని ఆందోళన చెందుతున్నారు. ఈనెల మొదటి, రెండవ వారాల్లో కురిసిన వర్షాలకు సాగర్ ఆయకటు ్ట ప్రాంతంలో వేలాది ఎకరాల పంట నేలకొరిగి రైతులు నష్టపోయారు. నేలకొరిగిన పంట వరికోత యంత్రాలతో కోతలు చేపట్టగా మూడింతల సమయం పట్టి వరి కోతలకు మూడింతల వ్యయం పెరిగిందని రైతులు వాపోయారు. సాగర్ ఆయకట్టులో వర్షాభావ పరిస్థితుల వలన సాగర్ ఆయకట్టు నుండి నీరు విడుదల చేయలేని పరిస్థితి ఉండటంతో బావులు, బోర్లు, చెరువులకింద పెట్టుబడులు పెట్టి ఆరుగాలం శ్రమించి రైతులు వానాకాలం పంట సాగు చేశారు. సాగు చేసిన వరి పంటకు అవసరమైన సమయంలో వర్షాలు లేక రైతులు నానా అవస్థలు పడుతూ సాగు చేసి ఎట్టకేలకు వరిపంట పండించారు. పంట దిగుబడి కూడా ఆశాజనకంగా ఉండి ధర కూడా ఊహించిన దానికన్నా ఎక్కువ రావడంతో రైతులు ఒకవైపు ఆనందం వ్యక్తం చేస్తుండగా మరొకవైపు తీరా పంట చేతికొచ్చే సమయంలో అకాల వర్షాలు అల్పపీడనంతో పండించిన పంట ఇంటికి చేరుతుందా లేదా అని అన్నదాతలకు కునుకు లేకుండా చేస్తుంది. అంతేగాకుండా మబ్బుల వాతావరణం ఉండటంతో కోత మిషన్లకు డిమాండ్ పెరిగి సకాలంలో రాకపోగా ధర కూడా అధికంగా వెచ్చించాల్సి వస్తుందని రైతులు వాపోతున్నారు.




## వేణుగోపాలస్వామి ఆలయంలో కార్తీక మాస పూజలు

**హుజూర్‌నగర్‌రూరల్ నవంబర్ 21 ప్రభాతవార్త**

మండలంలోని బూరుగడ్డలో ఆదివరాహ లక్ష్మీనరసింహవేణుగోపాలస్వామి ఆలయంలో ఉన్న ఆంజనేయస్వామి మంగళవారం ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ పూజారులు స్వామి వారికి పంచామృత అభిషేకం. గంధసిందూరం, పానకం, వడపప్పు, పండ్లు, నారికేళం, వడ మాల, ప్రసాద నివేదనలు, పూలమాల అలంకరణతో పూజా కార ్యక్రమాలు మంత్రిప్రగడ వెంకటేశ్వరరావు లక్ష్మి దంపతులచే ఘనంగా నిర్వహించారు. అనంతరం స్వామివారి తీర్థప్రసాదాలు భక్తులకు అందించారు. ఈ కార్యక్రమంలో ఈవో ఎంపి లక్ష్మణరావు, ఆలయ చైర్మన్ గందు సైదులు, అర్చకులు ముదుంబై హరీష్‌కుమారాచార్యులు, ముదుంబై మనోహరాచార్యులు, సిబ్బంది గోవిందరెడ్డి, కిరణ్‌గౌడ్, రమేష్, ఉపేందర్, శ్రీనివాసరెడ్డి, భక్తులు పాల్గొన్నారు.



# యూత్ ఆదర్శమే ఆ కుటుంబాల్లో సంతోషం



**చంద్రుగొండ, నవంబర్ 21 – ప్రభాతవార్త:**

యూత్ ఆదర్శం కొన్ని కుటుంబాల్లో వెలుగును నింపుతున్నాయి. ఆ యూత్ ఆదర్శం మండలం ప్రజలను సైతం ఆలోచింపజేసే విధంగా చేశాయి... దేవుడు మనుషుల రూపంలో ఆపదలో ఉన్న వారిని ఆదుకుంటాడు అనేదానికి నిదర్శనమే గానుగపాడు యూత్ వేదిక అయిందని చంద్రుగొండ మండలం గానుగపాడు యూత్... ఆ గ్రామంలో ఏ విషయం అయినా గ్రామ ప్రజలందరికీ తెలిసే విధంగా వాట్సాప్ గ్రూపును క్రియేట్ చేసి ఆ గ్రూపుల్లో ఆ గ్రామంలో యూత్ నంబర్లతో పాటు గ్రామాల్లో వ్యాపార వేత్తలు రాజకీయ నాయకులు రైతులు గ్రామంలో కొందరు పెద్దల ఫోన్ నంబర్లను యాడ్ చేసి గ్రామంలో ఉన్న దేవాలయాల్లో జరిగే పూజా కార్యక్రమాలతో పాటు గ్రామంలో సమస్యలు అభివృద్ధిపై చర్చ వేదిక నిర్వహించుకునేందుకు కుల మతాలకు అతీతంగా ఆ వాట్సాప్ గ్రూపును ఉపయోగించుకుంటున్నారు. ప్రస్తుతం సమాజంలో ఉన్న ఫోన్ టెక్నాలజీ ప్రజలకు కావాల్సి న రీతిలో ఉపయోగించుకుంటున్నారు. గానుగపాడు గ్రామ ప్రజలు మాత్రం గ్రామంలో పూజా కార్యక్రమాలతో పాటు గ్రామంలో ఆపదలో ఉన్న కుటుంబాలను వారి ఆర్థిక పరిస్థితులను పర్యవేక్షిసూనత సేవా దృక్పదంతో గత ఏడాది కాలం నుంచి ఈ చక్కటి ఆలోచన చేశారు. మన గ్రామంలో ఎవరైనా సరే ఆపదలో ఉన్నారని తెలిస్తే ఎవరికీ వారు తోచినంత సాయం చేయాల్సి ందిగా తీర్మానించుకొని దాన్ని అమలుపర్చే విధంగా యూత్ అడుగులు వేశారు. ముందుగా గ్రామంలో ఉన్న దేవాలయాల్లో జరుగుతున్న పూజా కార్యక్రమాలు కావాల్సి న అవసరాలను డబ్బులను విరాళాల రూపంలో ఇవ్వాల్సి ందిగా ఆ గ్రూపుల్లో తమవంతుగా విరాళాలు అందించాల్సి ందిగా ఫోన్స్ ద్వారా నగదు ద్వారా విరాళాలు ఇసూనత మేము సైతం అంటూ గ్రామంలో రైతులు వ్యాపారవేత్తలు రాజకీయ నాయకులు గ్రామ పెద్దలు విధిగా విరాళాలు అందిస్తున్నారు. అదే తరహాలో గ్రామంలోని రోడ్డు ప్రమాదాలకు గురై కొన ఊపిరితో ఉండి వైదనయం చేయించుకోలేని దయనీయ స్థితిలో ఉన్న వారికి విరాళాలు సేకరించి పలువురి యువతకుల ప్రాణాలు కాపాడిన సంఘటనలు ఉన్నాయి. గత ఏడాదిలో అదే గ్రామానికి చెందిన బరగడి మధు అనే యువకుడు రోడ్డు ప్రమాదంలో గాయపడిన ఖమ్మంలో చికిత్స పొందుతున్న క్రమంలో నిరుపేద కుటుంబమైన మధు ప్రాణాలు కాపాడేందుకు తమవంతు సాయంగా వాట్సాప్ గ్రూపులో చికిత్స పొందుతున్న యువకుడు ఫోటోలను పోస్టు చేయడంతో ఒక్క రోజులోనే 50 వేల రూపాయలు పైగా విరాళాలు సేకరించి మధు కుటుంబ సభ్యులకు అందించి మధ్రు ప్రాణాలు కాపాడటంతో ఆ కుటుంబంలో వెలుగును నింపిన యూత్‌ను విరాళాలు ఇచ్చిన ప్రతీ ఒక్కరు వారి కుటుంబం రుణపడి ఉంటుందని తెలపడం జరిగింది. అదే తరహాలో గత నాలుగు రోజులు క్రితం చెవుల నరేష్ అనే యువకుడు రోడ్డు ప్రమాదంలో గాయపడి కోమాలో వెళ్లిన నరేష్‌కు వైద్యం అందించేందుకు కుటుంబ ఆర్థిక పరిస్థితులను చూసిన యూత్ నరేష్‌కు వైద్యం అందించేందుకు కుటుంబ ఆర్థిక పరిస్థితులను చూసిన యూత్ నరేషన ఫోటోస్ గ్రూపులో పోస్టు చేయడంతో గ్రూపులో ఉన్న సభ్యులందరూ తమవంతుగా రూ.50 నుంచి రూ.2 వేలకు పైగా విరాళాలు అందజేశారు. వారితో పాటు చుట్టు పక్కల గ్రామాల్లో నుంచి దాతలు ఫోన్‌సే ద్వారా విరాళాలు అందించడం జరిగింది. ఇప్పటికే 60 నుంచి 65 వేలకు పైగా విరాళాలు సేకరించి నరేష్ వైద్య ఖర్చులు గాను కుటుంబ సభ్యులకు అందనున్నట్లు యూత్ సభ్యులు తెలిపారు. ఇదే తరహాలో మండలంలో ప్రతీ గ్రామంలో పేద కుటుంబాల్లో అనుకొని ప్రమాదం జరిగినప్పుడు తమవంతుగా అందరూ విరాళాలు సేకరించి ఆ కుటుంబాన్ని ఆదుకోవడం ఆ కుటుంబంలో వెలుగు నింపిన వాళ్లమవుతామంటూ పలువురు చెప్పుకున్నారు. వాట్సాప్ గ్రూపుల్లో విరాళాలు అందిస్తున్న పోస్టు చూసిన నెటిజన్లందరకూ గానుగపాడు యూత్‌ను ఆదర్శంగా తీసుకుంటే ప్రతీ పేదవాడి ఇంట్లో వెలుగును నింపిన వాళ్లమవుతామంటూ కామేంట్ ఇస్తున్నారు. ప్రమాదం బారిన పడిన పేద కుటుంబాలను ఇదే సేవ అందే విధంగా కలిసి సహాయం చేద్దాం...

## దొరల పాలన వద్దు... ఇందిరమ్మ పాలన ముద్దు

**చుంచుపల్లి, నవంబర్ 21 – ప్రభాతవార్త:**

దొరల పాలన వద్దు... ఇందిరమ్మ పాలన ముద్దు అని కాంగ్రెస్ సీనియర్ నాయకులు మాజీ ఎమ్మెల్సీ రాములు నాయక్ అన్నారు. మంగళవారం చుంచుపల్లి మండలంలోని విద్యానగర్ కాలనీలో ఉన్న పొంగులేటి శ్రీనివాస్ క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ నాయకులు డాక్టర్ శంకర్‌నాయక్ ఆధ్వర్యంలో నిర్వహించిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే మెగా డీఎస్సీతో నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పిసానతమని, సింగరేణిలో బ్యాక్‌లాగ్ పుఒస్టులు భర్తీ చేస్తామని, గ్రూప్1, గ్రూప్2 పరీక్షలు పేపర్ లీక్ కాకుండా నిర్వహిస్తామన్నారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ నాయకులు లక్ష్మణ్, భూక్యా దళేసింగ్, దయానంద్, శంకర్ నాయక్, పురుషోత్తం, శ్రీరాము తదితరులు పాల్గొన్నారు.




## ఎక్సైజ్, టాస్క్‌ఫోర్స్ విస్తృత దాడులు

**35 లిక్కర్ బాటిళ్లు, 64 లీటర్ల సారా స్వాధీనం**

**11 కేసులు నమోదు**



**హుజూర్‌నగర్‌టౌన్ నవంబర్ 21 ప్రభాతవార్త**

హుజూర్‌నగర్ ఎక్సై జ్, సూర్యాపేట డిటిఎఫ్ ఆధ్వర్యంలో గత మూడు రోజులుగా నియోజకవర్గ పరిధిలోని పలు గ్రామాల్లోని బెల్ట్ షాపులతోపాటు సారాసరఫరా చేసిన వ్యక్తులను అరెస్ట్ చేసి 11 కేసులు నమోదు చేసినట్లు ఎక్సై జ్ సిఐ నాగార్జునరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మఠంపల్లి మండలం కొత్తతండాకు చెందిన బాణోతు సైదా అను వ్యక్తి హోండా యాక్టివా వాహనంపై 20 లీటర్ల సారా తరలిస్తుండగా పట్టుకున్నట్లు తెలిపా రు. అదేవిధంగా అదే గ్రామానికి చెందిన బాణోతు హేమ హీరో బైక్ వాహనంపై 16 లీటర్ల సారా తరలిస్తుండగా పట్టుకోవడంతోపాటు పలు తండాలలో, గ్రామాలలో సారాయి విక్రయిస్తున్న నలుగురిని అదుపులోకి తీసుకొని వారందరిపై ఈ సందర్భంగా కేసులు నమోదు చేసినట్లు తెలిపారు. అలాగే నక్కగూడెం, మేళ్లచెరువు, రఘునాథపాలెం, హుజూర్‌నగర్, రామాపురం గ్రామాల్లో నిర్వహిస్తున్న బెల్ట్ షాపులపై దాడి చేసి 35 మద్యం సీసాలు, 10 బీరు బాటిళ్లు స్వాధీనం చేసుకొని అలాగే పలు తండాల శివార్లలోని పొలాల్లో సారా తయారీకి సిద్ధంగా ఉన్న 3,200 లీటర్ల బెల్లం పానకంను ధ్వంసం చేసిన ట్లు ఆయన తెలిపారు. ఈ దాడుల్లో డిటిఎఫ్ సూర్యాపేటతోపాటు ఎస్ఐలు వెంకన్న, దివ్య, జగన్‌మోహన్‌రెడ్డి, సిబ్బంది నాగయ్య, రవి, నాగరాజు, నరేష్, ప్రవీణ్, నాగమణి, ధనుంజయ్ తదితరులున్నారు.

## చదువుతోపాటు వ్యవసాయ ప్రాముఖ్యత తెలియాలి



**హుజూర్‌నగర్‌రూరల్ నవంబర్ 21 ప్రభాతవార్త**

విద్యార్థులకు చదువుతోపాటు వ్యవసాయ ప్రాముఖ్యత కూడా తెలియజేయాలని పెరల్ ఇనిఫినిటి ఇంటర్నేషనల్ పాఠశాల స్పెషల్ ఆఫీసర్ డిసి.ప్రకాశ్, డైరెక్టర్ నళిని అన్నారు. మంగళవారం పాఠశాల విద్యార్థులకు వ్యవసాయంపై అవగాహన పెంచేందుకు కూరగాయల విత్తనాలను నాటించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతు దేశానికి వెన్నెముక అని, రైతే రాజు అంటూ రైతు యొక్క గొప్పతనాని న్ విద్యార్థులకు తెలిపారు. ఈ కార్య క్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజశేఖర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## కన్నులపండువగా కార్తీక దీపోత్సవం

**మేళ్లచెరువు నవంబర్ 21 ప్రభాతవార్త**

స్థానిక శ్రీపంచముఖ ఆంజనేయస్వామి ఆలయంలో మంగళవారం కార్తీక మాసోత్స వాల కార్యక్రమాల్లో భాగంగా కార్తీక దీపోత్స వం, సింధూరంతో అలంకరణ, తమలపాకులతో అర్చనలు, పంచామృతాభిషేకములు, గుడిసేవలు, విశేష కార్తీక పూజలు కన్నులపండువగా జరిగాయి. స్థానికంగా ఉన్న అన్ని దే వాలయాల్లో అకాశ దీపోత్స వం, కార్తీక దీపారాధనలు, కార్తీక ప్రత్యేక అభిషేకములు అత్యంత ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమాల్లో శెట్టి రాజకుమార్, సుదర్శనం ప్రసాదాచార్యులు, మోహనకృష్ణమాచార్యులు, కొంకపాక రాధాకృష్ణమూర్తిశర్మ, శివవిష్ణువర్ధనశర్మ, శివధనుంజయశర్మ, యాతవాకిళ్ల భానుకిర్దణ్‌శర్మ, సురేంద్రశర్మ, సాధు సుధాకరశర్మ, నల్లాన్‌చక్రవర్తుల వెంకటప్రసాదాచార్యులు, చెట్లూరి వాసుదేవాచార్యులు, అధికసంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## తుంగతుర్తిలో జోరందుకున్న బెండకాయల గుర్తు



శాలిగౌరారం 21 ప్రభాతవార్త

తుంగతుర్తి నియోజకవర్గం శాసనసభ స్వతంత్ర అభ్యర్థి అయిన యాతాకుల శేఖర్ శాలిగౌరారం మండలంలో ప్రచారంలో నిమగ్నమయ్యారు. తనకు కేటాయించిన బెండకాయల గుర్తుకు ఓటేయాలని విన్నవించారు. తెలంగాణ రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీ సహజ వనరులను, నిరుద్యోగులను మభ్య పెడుతున్న బీఆర్ఎస్ పార్టీని బొంద పెట్టాలని ఎస్సీ వర్గీకరణ చేపడుతామని అన్న బిజెపి పార్టీకి తగిన గుణపాఠం చెప్పాలని ఈసారి తెలంగాణలో ఇండిపెండెంట్ అభ్యర్థులు గెలుస్తారని రాజకీయ పార్టీ అభ్యర్థులపై విశ్వాసం కోల్పోయారని బెండకాయల గుర్తుకు ఓటు వేసి ఈ దొంగ నాయకుల బెండు తీయాలని చెప్పారు. ఈ ప్రచారంలో టిఎంఎస్ఎస్ నల్గొండ జిల్లా జనరల్ సెక్రటరీ సుంచు భిక్షం, నకిరేకల్ మండల అధ్యక్షుడు జిల్లా రవిందర్, గద్దల నవీన్ పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరిక



జాజిరెడ్డిగూడెం 21 ప్రభాతవార్త

జాజిరెడ్డిగూడెం గ్రామానికి చెందిన కుంభం రమేష్, కుంభం రవి బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు ధరూర్ యోగానంద చార్యులు ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అనిరెడ్డి రాజేందర్‌రెడ్డి, అధ్యక్షులు నర్సింగ శ్రీనివాస్‌గౌడ్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మోరపాక సత్యం, మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు శిగ నసీర్‌గౌడ్, ఎంపిటిసి నర్సింగ నాగమ్మ, నాయకులు దాసరి సోమయ్య, గ్రామశాఖ అధ్యక్షులు నర్సింగ కృష్ణమూర్తి, యూత్ అధ్యక్షులు నోముల నరేష్, గుడిపల్లి సోమిరెడ్డి, ఎల్లంల కొమిరెల్లి, మామిడి సత్యనారాయణ, తాటిపాముల జలందర్, వల్లల కాజా, సైదుల కిరణ్, ప్రవీణ్‌కుమార్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పిఆర్‌టియు జిల్లా నూతన కార్యవర్గం ఎన్నిక

రాజాపేట ప్రభాతవార్త:

పిఆర్‌టియు తెలంగాణ యాదాద్రి భువనగిరి జిల్లా నూతన కార్యవర్గం మంగళవారం ఎన్నిక అయినట్లు జిల్లా ప్రధాన కార్యదర్శి బింగి భాస్కర్ తెలిపారు. ఆయన రాజాపేట విలేఖరులకు వివరాలు చెప్పారు. జిల్లా అధ్యక్షులుగా గిరిధర్ రేపాక, ప్రధాన కార్యదర్శిగా బింగి భాస్కర్, గౌరవ అధ్యక్షులుగా ఏనుగు వెంకటేశ్వర్లు, కార్యనిర్వాహక అధ్యక్షులుగా దోమలపల్లి రామలింగయ్య, కోశాధికారిగా కుందూరు జనార్ధన్ రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికైనట్లుగా ఎన్నికల అధికారిగా విచ్చేసిన ధూలిపాల అమృత రామయ్య, ఎన్నికల పరిశీలకులు, రాష్ట్ర కోశాధికారి నాగులవంచ చంద్రశేఖరరావు ప్రకటించారు. ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారెడ్డి అంజిరెడ్డి పాల్గొని అభినందించారు.



## మృతుడి కుటుంబానికి ఆర్థికసాయం



కొండమల్లేపల్లి 21 ప్రభాతవార్త

కొండమల్లేపల్లి మండలంలోని చింతచెట్టు తండా గ్రామపంచాయతీ పరిధిలోని జేత్య తండాకు చెందిన ముడావత్ రవి సోమవారం రాత్రి చెన్నారం గేటు సమీపంలో ప్రమాదానికి గురై మృతి చెందాడు. మృతుడికి భార్య, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. విషయం తెలుసుకున్న ఎంపిపి దూదిపాల రేఖా శ్రీధర్‌రెడ్డి రూ.5000 ముడావత్ మంగ్యా నాయక్ ద్వారా, ఎంపిటిసి నేనావత్ లక్కిదాస్ రూ.5000 మొత్తం రూ.10,000 దహన సంస్కారాల నిమిత్తం అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రవినాయక్, నేనావత్ సైదానాయక్, కిషన్, నాగు ఉన్నారు.

## ప్రత్యేక పూజలు నిర్వహించిన మనిమద్దె కాంగ్రెస్ కార్యకర్తలు



శాలిగౌరారం 21 ప్రభాతవార్త

తుంగతుర్తి కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మందుల సామెల్ భారీ మెజార్టీతో గెలిచి అసెంబ్లీలో అడుగు పెట్టాలని శాలిగౌరారం మండలం మనిమద్దె గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు స్థానిక కనకదుర్గ అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మందుల సామెల్‌ను వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు భూపతి శ్రీనివాస్‌గౌడ్, కత్తుల సాయికుమార్, దొంతూరి అనిల్, బొడ్డుపల్లి జానీ, కత్తుల ఆంజనేయులు, గొల్ల మహేష్, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రాజాపేటలో ఎమ్మెల్యే కూతురు ఇంటింటా ప్రచారం



రాజాపేట ప్రభాతవార్త:

రాజాపేట మండల కేంద్రంలో మంగళవారం బీఆర్ఎస్ పార్టీ ప్రచారం జోరుగా సాగింది. ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి కూతురు అక్షయతారెడ్డి ఇంటింటికి తిరుగుతూ కారు గుర్తుకు ఓటేయాలని తన అమ్మను గెలిపించి అభివృద్ధికి పాటుపడాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాజాపేట పట్టణ శాఖ అధ్యక్షులు బెడిద వీరేశం, సట్టు తిరుమలేశ, సంధిల భాస్కర్ గౌడ్, ఎర్రగోకుల జస్వంత్, ఎద్ల బాలలక్ష్మి, ఆడెపు రమాదేవి, ఎర్రగోకుల రాజు, మంచాల వీరేశం, చంద్రయ్య, గుర్రం నరసింహులు, మోత్కుపల్లి ప్రవీణ్, బిక్షకుదురు రాజు, సట్టు సిద్ధులు, గొల్లపల్లి సాయి తదితరులు పాల్గొన్నారు.

## తుంగతుర్తి వార్త

## బిఆర్ఎస్ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం



జాజిరెడ్డిగూడెం 21 ప్రభాతవార్త

30న తెలంగాణ రాష్ట్ర శాసనసభ ఎన్నికల్లో తుంగతుర్తి బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి గాదరి కిషోర్‌కుమార్ కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని జిల్లా నాయకులు మొరిశెట్టి ఉపేందర్ కోరారు. మంగళవారం జాజిరెడ్డిగూడెంలో బిఆర్ఎస్ పార్టీ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ముఖ్యమంత్రి కెసిఆర్, తుంగతుర్తి నియోజకవర్గంలో ఎమ్మెల్యేగా గాదరి కిషోర్‌కుమార్ హ్యాట్రిక్ విజయం ఖాయమని అన్నారు. అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరుతూ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు కొప్పుల సోమిరెడ్డి, సర్పంచ్ కుంభం ఉషారాణి నాగరాజు, గ్రామశాఖ అధ్యక్షుడు పున్న హరిప్రసాద్, నాయకులు కోటమర్తి మల్లయ్య, పెద్ది శ్రీనివాస్, కుంభం నాగరాజు, బొమ్మురబోయిన వెంకన్న, బోయపల్లి వీరసోములు, కోటమర్తి నవీన్, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఆటో, బైక్ ఢీకొని వ్యక్తి మృతి

కొండమల్లేపల్లి 21 ప్రభాతవార్త



ఆటో ఢీకొని వ్యక్తి మృతి చెందిన సంఘటన సోమవారం రాత్రి మండలంలో చోటు చేసుకుంది. పోలీసులు, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం కొండమల్లేపల్లి మండలంలోని జెత్య తండాకు చెందిన ముడావత్ రవి(34) పని నిమిత్తం రెండు రోజుల క్రితం తన ద్విచక్ర వాహనంపై హైదరాబాద్‌కు వెళ్లి తిరిగి వస్తుండగా హైదరాబాద్-సాగర్ రహదారిలో చెన్నారం గేటు వద్ద ఆటోను తప్పించబోయి ఆటో వెనక భాగం తగలడంతో రవి తలకు తీవ్ర గాయాలై అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడికి భార్య, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. మృతుని భార్య మంగి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## బీఆర్ఎస్ గెలుపే లక్ష్యంగా పని చేయాలి

– అవుల నాసర్‌రెడ్డి

తిరుమలగిరి సాగర్, నవంబరు 21, ప్రభాతవార్త: బీఆర్ఎస్ గెలుపే లక్ష్యంగా పని చేయాలని పీఏసీఎస్ డైరెక్టర్ అవుల నాసర్‌రెడ్డి అన్నారు. మంగళవారం నాగార్జునసాగర్ నియోజకవర్గ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి నోముల భగత్‌ను ఆయన మర్యాద పూర్వకంగా కలిసి బీఆర్ఎస్ గెలుపే లక్ష్యంగా అన్ని విధాలుగా కృషి చేస్తామన్నారు. తెలంగాణ ఉద్యమ సమయంలో మీ నాన్న నోముల నర్సింహయ్య క్రియాశీలకంగా పని చేశారని పేర్కొన్నారు. నాగార్జునసాగర్ నియోజకవర్గ అభివృద్ధి బీఆర్ఎస్ గెలుపుతోనే సాధ్యమవుతుందన్నారు. కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ మండల ప్రసాద్, పిట్టల ఏడుకొండల్, పసుపులేటి లక్ష్మినాయుడు, మునగాల శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.



# రానున్న కాంగ్రెస్ ప్రభుత్వంలో 2లక్షల ఉద్యోగ నోటిఫికేషన్లు విడుదల చేస్తాం

**- కాంగ్రెస్ రామగుండం అభ్యర్థి మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్**

గోదావరిఖని, ప్రభాతవార్త.



రానున్న కాంగ్రెస్ ప్రభుత్వంలో 2లక్షల ఉద్యోగ నోటిఫికేషన్లు విడుదల చేస్తామని కాంగ్రెస్ రామగుండం అభ్యర్థి మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ అన్నారు. ప్రజాదీవెన యాత్రలో భాగంగా మంగళవారం 38, 47, 48, 42, 31, 26వ డివిజన్లలో జరిగిన కార్యక్రమంలో ప్రజలను కలిసి ప్రజా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కెసిఆర్ చెప్పిన ఇంటికో ఉద్యోగం హామీ ఏమైందని ప్రశ్నించారు. విద్యార్థులు కష్టపడి చదివి పరీక్షలు రాస్తే పేపర్ లీకేజీ అయి పరీక్షలు రద్దు చేయడం జరిగిందని, ఉద్యోగాలు లేక నిరుద్యోగులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని, ఆత్మహత్యలకు కెసిఆర్ ప్రభుత్వం కారణమని అన్నారు. మాయ మాటలతో ప్రజలను మోసం చేస్తున్న బిఆర్ఎస్ పార్టీకి ఓటు ద్వారా బుద్ధి చెప్పాలని కోరారు. మన ప్రాంతం బొందల గడ్డగా చేసి ఇతర ప్రాంతాలకు వలసపోయే పరిస్థితిని స్థానిక శాసన సభ్యుడు చేశారని అన్నారు. రానున్న కాంగ్రెస్ ప్రభుత్వంలో ఒకేసారి రెండు లక్షల ఉద్యోగ నోటిఫికేషన్ విడుదల చేస్తామని తెలిపారు. పెన్షన్ 4వేల రూపాయలు ఇస్తామని, మహిళలకు ఉచితంగా ఆర్టీసీ బస్సులో ప్రయాణం చేయవచ్చని, ఆరోగ్య శ్రీ ద్వారా 10లక్షల వరకు ఉచితంగా వైద్యం చేసుకోవచ్చని, సొంత స్థలం ఉంటే ఇల్లు కట్టుకోవడానికి 5లక్షల రూపాయలు ఇల్లు లేని వారికి స్థలంతోపాటు ఆరు లక్షల రూపాయలు ఇస్తామని, 500లకే ఇస్తామని, రేషన్ షాపులో 9రకాల వస్తువులు ఇస్తామని, పెళ్లి చేసుకునే ప్రతి మహిళకు లక్ష యాభై వేల రూపాయలతోపాటు తులం బంగారం ఇస్తామని, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ ఇస్తామని తెలిపారు. అంతకు ముందు పలువురు రాజ్‌ఠాకూర్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకొని పార్టీలో చేరారు. రామగుండం నియోజక వర్గ ప్రజలు తనను ఆశీర్వదించాలని, ఈ ప్రాంత సమస్యలపై గత 25 సంవత్సరాలుగా పోరాటం చేస్తున్న తనను చేతి గుర్తుకు ఓటు వేసి ఒక అవకాశం ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు, కార్పొరేటర్లు, వివిధ విభాగాల అధ్యక్షులు తదితరులున్నారు.

## పిఓ, ఎపిఓలకు పోలింగ్ కేంద్రాల ఏర్పాట్లు, పోలింగ్‌పై శిక్షణ

గోదావరిఖని, ప్రభాతవార్త.

రామగుండం నియోజక వర్గ పరిధి ఎన్టీపీసీ ఆడిటోరియంలో మంగళ వారం, బుధవారం రిటర్నింగ్ అధికారి అరుణశ్రీ ఆదేశాల మేరకు పిఓ, ఎపిఓ లకు శిక్షణ కార్యక్రమం నిర్వహించబడిందని ఎన్నికల శిక్షణ నోడల్ అధికారి సంపత్ రావు తెలిపారు. పిఓ, ఎపిఓలకు ఈసిఐచే జారీ చేయబడ్డ పోలింగ్ విధుల హ్యాండ్ బుక్ అందజేయడం జరిగిందని, ప్రతి పోలింగ్ అధికారి హ్యాండ్ బుక్‌లను రెండు, మూడు సార్లు చదవాలని, వాటిని అనుసరించి పిఓ, ఎపిఓ యొక్క విధులు, పోలింగ్ ముందు రోజు, పోలింగ్ రోజు విధులు సమయం తేదీలు వివరాలను వివరించడం జరిగింది. ప్రొజెక్టర్ ద్వారా ప్రత్యక్షంగా ఈవిఎం మిషన్‌ల పని తీరు, సియు, బియు, వివిప్యాట్‌లపై పూర్తి శిక్షణ, అవగాహన ఇస్తున్నామని తెలిపారు. ఈ శిక్షణ కార్యక్రమంలో ఎన్నికల సాధారణ పరిశీలకులు రాజేష్ సింగ్ రాణా, రిటర్నింగ్ అధికారి అరుణశ్రీ పాల్గొని, పిఓ, ఎపిఓలను ఉద్దేశించి పలు సూచనలు, నియమ, నిబంధనలను తెలియజేశారు. కార్యక్రమంలో పోస్టల్ బ్యాలెట్ నోడల్ అధికారి జ్యోతి, మాస్టర్ ట్రైనర్స్ బృందం, పిఓ, ఎపిఓలు పాల్గొన్నారు.



## మల్లారెడ్డి బీఎస్సీ అగ్రికల్చర్ విద్యార్థుల క్షేత్ర పర్యటన

పెద్దపల్లి, ప్రభాతవార్త.



కొండా లక్ష్మణ్ తెలంగాణ రాష్ట్ర ఉద్యాన విశ్వ విద్యాలయం, రామగిరి కృషి విజ్ఞాణ కేంద్రం ఆధ్వర్యంలో మల్లారెడ్డి యూనవర్శిటీ అగ్రికల్చర్ బిఎస్సీ విద్యార్థులు మంగళవారం గ్రామీణ వ్యవసాయ పని అనుభవ కార్యక్రమం నిర్వహించారు. పెద్దపల్లి మండలం బ్రాహ్మణపల్లి రైతు వేదిక వద్ద పిఆర్ఎ కార్యక్రమం నిర్వహించి, అధ్యయనం చేశారు. మల్లారెడ్డి యూనివర్శిటీ విశ్వ విద్యాలయంలో చదువుతున్న విద్యార్థులు రైతులు చేసే వ్యవసాయ పనులు, వారి అనుభవాన్ని తెలుసుకొని గ్రామంలోని ఇతర రైతుల దగ్గర కూడా వివిధ పంటలలో చేసే వ్యవసాయ పనులు, మేలు రకం విత్తనాలు, విత్తన శుద్ధి, ఎరువులు, పురుగుల మందులకు సంబంధించిన వివరాలను సేకరించారు. కార్యక్రమంలో కృషి విజ్ఞాన కేంద్రం ప్రోగ్రాం కో ఆర్డినేటర్ డాక్టర్ ఎ.శ్రీనివాస్ ప్రత్యామ్నాయ పంటల సాగుపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి అలివేణి, సర్పంచ్ గాండ్ల మల్లేశం, బ్రాహ్మణపల్లి ఇన్‌ఛార్జి శాస్త్రవేత్త డాక్టర్ వెంకన్న, కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త డాక్టర్ టి.వినోద్ కుమార్, యూనివర్శిటీ ఇన్‌ఛార్జి యుగేంధర్, డాక్టర్ మహేష్, ఎఈవో శ్వేత, ఉప సర్పంచ్ ఓదెల రాజు, పంచాయతీ కార్యదర్శి కిరణ్, రైతులు పాల్గొన్నారు.

## పోగొట్టుకున్న సెల్‌ఫోన్‌ను తిరిగి అప్పగింత

పెగడపల్లి - ప్రభాతవార్త :



మండలంలోని వెంగళాయిపేట గ్రామానికి చెందిన రాగల్ల రమేష్ పోగొట్టుకున్న సెల్‌ఫోన్‌ను సీఈఐఆర్ పోర్టల్ ద్వారా తిరిగి మంగళవారం సెల్ ఫోన్‌ను బాధితుడికి ఎస్ఐ సతీష్ అప్పగించారు. సెల్ ఫోన్ పోయిందని బాధితుడు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా అతని సెల్ ఫోన్ వివరాలు సీఈఐఆర్ పోర్టల్‌లో నమోదు చేసామని ఎస్ఐ తెలిపారు. పోయిన సెల్ ఫోన్‌లో దొరికిన వ్యక్తి సిమ్ వేయగా వెంటనే సీమ్ వివరాలు పెగడపల్లి పోలీస్ స్టేషన్‌కు రావటం జరిగిందన్నారు. వచ్చిన వివరాలతో దొరికిన వ్యక్తి దగ్గరి నుండి మొబైల్ స్వాధీనం చేసుకొని బాధితుడు రమేష్‌కు తిరిగి పోన్‌ను అప్పగించమన్నారు. ఎవరైన వారి సెల్ పోగొట్టుకుంటే వెంటనే పోలీస్ స్టేషన్‌లో ఫోన్ ఐయంఈఐ వివరాలతో ఫిర్యాదు చేయాలని ఎస్ఐ సతీష్ సూచించారు.

### గ్రంథాలయంతో జ్ఞానాన్ని పెంపొందించుకోవచ్చు

**దుగ్గొండి, నవంబర్ 21, ప్రభాతవార్త**

విద్యార్థులు గ్రంథాలయంతో జ్ఞానాన్ని పెంపొందించు కోవచ్చునని ప్రధానోపాధ్యాయుడు ఎలగొండ రామ స్వామి అన్నారు. మండలంలోని గిర్నిబావి మహాత్మ జ్యోతిబాపూలే గురుకుల పాఠశాలలో మంగళవారం గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా పుస్తక ప్రదర్శన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ముందుగా లైబ్రేరి పితామహులైన రంగనాథన్ చిత్రపటానికి పూలమాల వేశారు.

## రాష్ట్ర స్థాయి గవర్నర్ పురస్కారానికి అర్హత సాధించిన గాయత్రి విద్యానికేతన్ గైడ్స్

పెద్దపల్లి, ప్రభాతవార్త.



ఈ నెల 5వ తేదీ నుంచి 10వ తేదీ వరకు శ్రీ భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ తెలంగాణ రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో గోదావరిఖనిలోని సరస్వతీ శిశు మందిర్ పాఠశాలలో నిర్వహించిన తృతీయ సోపాన్ టెస్టింగ్ క్యాంప్‌లో పెద్దపల్లి పట్టణంలోని గాయత్రి విద్యానికేతన్‌కు చెందిన గైడ్స్ 8వ తరగతికి చెందిన ఎ.మహాలక్ష్మి, పి.విష్ణు ప్రియ, సిహెచ్.లయవర్ధిని, జి.సాహిత్య, 7వ తరగతికి చెందిన ఎన్.శ్రీలాస్య, 9వ తరగతికి చెందిన కె.వైశాలీలు పాల్గొని అద్భుత ప్రతిభ చూపి రాష్ట్రస్థాయి గవర్నర్ పురస్కారానికి అర్హత సాధించారు. ఈ సందర్భంగా గవర్నర్ పురస్కారానికి అర్హులైన గైడ్స్‌ను పెద్దపల్లి డిప్యూటీ కమీషనర్ ఆఫ్ పోలీస్ (డిసిపి) చేతన అభినందిస్తూ సర్టిఫికేట్స్ ప్రదానం చేసి, రాష్ట్ర స్థాయిలో కూడా ఇలాగే అద్భుత ప్రతిభ చూపి, రాణించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గాయత్రి విద్యా సంస్థల చైర్మన్ అల్లెంకి శ్రీనివాస్, కరస్పాండెంట్ రజనీ శ్రీనివాస్, గైడ్ కెప్టెన్ స్రవంతి తదితరులున్నారు.

## ఈవిఎం మిషన్‌ల రెండవ ర్యాండమైజేషన్ నిర్వహణ

గోదావరిఖని, ప్రభాతవార్త.



రామగుండం నియోజక వర్గ పరిధిలోని రిటర్నింగ్ కార్యాలయంలో మంగళవారం ఎన్నికల సాధారణ పరిశీలకులు రాజేష్ సింగ్ రాణా, రిటర్నింగ్ అధికారి అరుణశ్రీ ఆధ్వర్యంలో నామినేషన్ అభ్యర్థుల వారి పోలింగ్ ఏజెంట్‌ల సమక్షంలో ఈవిఎం మిషన్‌ల రెండవ ర్యాండమైజేషన్ కార్యక్రమం నిర్వహించారు. మొత్తం ఈవిఎం మిషన్ల వరుస సంఖ్య, పోలింగ్ కేంద్రాల వరుస సంఖ్య, ఏయే పోలింగ్ కేంద్రానికి ఎన్ని ఇవిఎం మిషన్లు కేటాయించబడ్డాయన్న వివరాలను పూర్తి ప్రక్రియను నామినేషన్ అభ్యర్థులు, వారి ఏజంట్‌ల సమక్షంలో వారి ప్రతిపాదనల మేరకు ర్యాండమైజేషన్ చేశారు. ర్యాండమైజేషన్ అనంతరం వివరాల పట్టికను ప్రింట్ కాపీ రూపంలో ప్రతి ఒక్క నామినేషన్ అభ్యర్థికి ఒక సెట్ అందజేశారు. ఈ కార్యక్రమంలో నామినేషన్ అభ్యర్థులు, వారి పోలింగ్ ఏజంట్‌లు పాల్గొన్నారు.

## అమ్మ చారిటబుల్ ట్రస్టు చేయూత

**పాలకుర్తి, నవంబరు 21 ప్రభాతవార్త :**

పాలకుర్తి పట్టణకేంద్రానికి చెందిన కమ్మగాని శ్రీను అనారోగ్యంతో మరణించగా కుటుంబాన్ని పరామర్శించి యాభై కేజీల బియ్యం, నిత్యావసర సరుకులను జీడి. వేదశ్రీ సంజయ్ మొదటి పుట్టినరోజు సందర్భంగా బాధిత కుటుంబానికి ట్రస్టు చైర్మన్ యతిపతి శ్రీకాంత్, ప్రధాన కార్యదర్శి జీడి హరీష్ అందచేశారు. కార్యక్రమంలో మృతుడి కుటుంబ సభ్యులు రాపాక అశోక్, కమ్మగాని రమేష్, ముద్దరబోయిన సంతోష్, చెరిపల్లి విజయ్ తదితరులు పాల్గొన్నారు.



# లింగ బసవేశ్వర స్వామి సెంటిమెంట్

- నేతలు పూజలు ఇక్కడ నుండే షురూ..
- మాధవరెడ్డి నుంచి ఆనవాయితీ..
- పూజ ఫలితం ఎవ్వరికి దక్కేనో



**బీబీనగర్, నవంబర్ 21 ప్రభాతవార్త :** భువనగిరి నియోజవర్గం బీబీనగర్ మండలంలోని పడమటి సోమారం గ్రామంలోని శ్రీ లింగబసవేశ్వర స్వామి ఆలయం ఎంతో పవిత్రమైన పుణ్యక్షేత్రంగా విరాజిల్లుతుంది. తెలంగాణ రాష్ట్రంతో పాటు పలు రాష్ట్రాల ప్రజలకు ఇలవేల్పుగా నిల్చిన శ్రీ లింగ బసవేశ్వర స్వామి. భువనగిరి నియోజకవర్గం సంబంధించి నామినేసన్ దాఖలు చేయడానికి వెళ్లే ముందు అభ్యర్థులు ఇక్కడి స్వామి వారిని దర్శించుకుని స్వామి వారి సన్నిధిలో నామినేషన్ పత్రాలకు పూజలు చేపట్టిన పిదప నామినేసన్ దాఖలు చేసే ఆనవాయితీ కొనసాగుతున్నది. మాజీ మంత్రి దివంగత ఎలిమినేటి మాధవరెడ్డి శ్రీ లింగ బసవేశ్వర స్వామి ఆలయంలో పూజ నిర్వహించిన అనంతరం నామినేసన్ దాఖలు చేసి విజయం సాధించారు. 1985.1989,1994,1999 లల్లో ఆలయంలో పూజలు నిర్వహించారు మాధవరెడ్డి, తర్వాత ఉమా మాధవరెడ్డి సైతం 2001,2004 కూడా ఇదే ఆనవా యితీ కొనసాగించారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు తరువాత 2014,2018లల్లో పైళ్ల శేఖర్‌రెడ్డి కూడా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి విజయం సాధించారు. 2023లో నిర్వహించే ఈ ఎన్నికల్లో బిఆర్ఎస్ అభ్యర్థి పైళ్ల శేఖర్‌రెడ్డి, కాంగ్రెస్ అభ్యర్థి కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి, బిజెపి అభ్యర్థి గూడూరు నారాయణరెడ్డిలు సైతం అదే ఆనవా యితీని కొనసాగిస్తూ ముందు కు కొనసాగు తున్నారు. ఈ సారి అసెంబ్లీ ఎన్నికలు ఎవ్వరు విజయం సాధించనున్నారో మరో కొద్ది రోజులు వేచి చూడాల్సిందే.







# ఎన్నికలు సక్రమంగా జరిగే విధంగా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలి

### రాష్ట్ర ఎన్నికల అధికారి వికాస్ రాజ్




**భువనగిరి ప్రభాతవార్త:** రాష్ట్ర శాసనసభ ఎన్నికలు సక్రమంగా జరిగే విధంగా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ అన్నారు. మంగళవారం ఆయన జాయింట్ ప్రధాన ఎన్నికల అధికారి సర్ఫరాజ్ అహ్మద్, రాష్ట్ర స్థాయి అధికారులతో కలిసి రాష్ట్ర శాసనసభకు జరగబోయే సాధారణ ఎన్నికల ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి మాట్లాడుతూ.. పోలింగ్ రోజు అత్యవసర సేవల కింద విధులు నిర్వహించే సిబ్బంది తమ ఓటు హక్కు ముందస్తుగా వినియోగించుకునేందుకు ఎన్నికల కమిషన్ అవకాశం కల్పించిందని, దరఖాస్తు చేసుకున్న ఓటర్ల కోసం రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో ఫెసిలిటేషన్ కేంద్రాలు ఏర్పాటు చేయాలని అన్నారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో పోటీ చేసే అభ్యర్థులకు ఇంటి నుంచి ఓటు హక్కు వినియోగించుకునే ఓటర్ల జాబితా వివరాలను అందజేయాలని అన్నారు. వెబ్ క్యాస్టింగ్ కోసం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసుకోవాలని తెలిపారు. నూతన ఓటర్లకు ఓటర్ గుర్తింపు కార్డుల పంపిణీ వివరాలను సమర్పించాలని అన్నారు. జిల్లాలో ప్రతి ఓటరుకు ఓటరు సమాచార స్లిప్పులు పంపిణీ చేయాలని, ప్రతిరోజూ ఓటరు సమాచార స్లిప్పుల పంపిణీపై నివేదిక అందించాలని, ప్రతిరోజు నోడల్ అధికారి ద్వారా ఓటరు సమాచార స్లిప్పుల పంపిణీపై రివ్యూ నిర్వహించాలని అన్నారు. ఈవిఎం యంత్రాల ర్యాండమైజేషన్ పూర్తి చేసి, ఈవిఎం కమిషనింగ్ ప్రక్రియ ప్రారంభించాలని అన్నారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో ఈవిఎం యంత్రాల డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలు, రిసెప్షన్ కేంద్రాల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. ఎన్నికల ప్రచారం సంబంధించి సమావేశాలు, సభలు నిర్వహించుకునేందుకు రాజకీయ పార్టీల ప్రతినిధుల, అభ్యర్థుల నుంచి వచ్చే దరఖాస్తులకు ఎప్పటికప్పుడు సకాలంలో అనుమతులు మంజూరు చేయాలని అన్నారు. ఎన్నికల కోడ్ ఉల్లంఘనలపై వచ్చే ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని అన్నారు. వీడియో కాన్ఫరెన్సులో జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ హనుమంతు కే.జెండగే, జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ ఏ.భాస్కరరావు, ఆలేరు రిటర్నింగ్ అధికారి జి.వీరారెడ్డి, భువనగిరి రిటర్నింగ్ అధికారి పి.అమరేందర్, నోడల్ అధికారులు సునంద, శేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ పారదర్శకంగా జరగాలి



**ప్రభాతవార్త సూర్యాపేట :** ఈనెల 30న జరిగే ఎన్నికల్లో భాగంగా పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ ప్రక్రియను పారదర్శకంగా చేపట్టనున్నట్లు కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఎస్.వెంకట్రావు అన్నారు. మంగళవారం ఐడిఓసి కాన్ఫరెన్స్ హాల్‌లో పోస్టల్ బ్యాలెట్ విధివిధానాలపై నియమించిన నాలుగు నియోజకవర్గాల ఓటింగ్ బృందాలతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. సాధారణ పరిశీలకులు డా.కౌశింగన్, బాలకిషన్‌ముండా, అదనపు కలెక్టర్ సిహెచ్.ప్రియాంకలు కూడా ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కేంద్ర ఎన్నికల సంఘం వృద్దులు, దివ్యాంగులకు ప్రత్యేక సదుపాయం కల్పించిందన్నారు. జిల్లాలోని సూర్యాపేటకు ఐదు, కోదాడ 10, తుంగతుర్తి 7, హుజూర్‌నగర్13, మొత్తంగా 35బృందాలను నియమించామన్నారు. ఈ బృందాలన్ని రిటర్నింగ్ అధికారుల సమక్షంలో పనిచేస్తారన్నారు. ఓటర్ అందరికి ముందస్తుగా బిఎల్ఓల ద్వారా, ఫోన్ ద్వారా సమాచారం అందించాలన్నారు. ఇంటికి వెళ్లినప్పుడు లేకపోతే మరొకసారి వెళ్లాలన్నారు. వీడియోగ్రఫీ ఉండాలని సూచించారు. కమిటీలో పిఓ, ఎపిఓ, వీడియోగ్రాఫర్‌లు, మైక్రోఅబ్జర్వర్లు, పోలింగ్ ఎజెంట్, బందోబస్తులో పోలీసులు ఉండనున్నట్లు తెలిపారు. ఆయా నియోజకవర్గాల్లో 23, 24తేదీలలో అందుబాటులో లేనివారు 25న ఓటింగ్‌ను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఓటింగ్‌కు భంగం కలిగితే ఆర్‌పి చట్టం ప్రకారం క్రమశిక్షణ చర్యలు ఉంటాయన్నారు. కోదాడ, హుజూర్‌నగర్ నియోజకవర్గాల సాధారణ పరిశీలకులు డాక్టర్ కౌశింగన్ మాట్లాడుతూ 80సంవత్సరాలు దాటిన వృద్దులు దివ్యాంగులకు కల్పించిన సదుపాయాన్ని వినియోగించుకోవాలని కమిటీకి పూర్తి స్థాయిలో సహకరించాలన్నారు. సూర్యాపేట, తుంగతుర్తి నియోజకవర్గాల సాధారణ పరిశీలకులు బాలకిషన్‌ముండా మాట్లాడుతూ 12డి ద్వారా అందిన దరఖాస్తులన్నింటిని పరిగణనలోకి తీసుకోవడం జరిగిందని, ఈసిఐ నిబంధల ప్రకారం కమిటీలు పూర్తిస్థాయిలో ఓటింగ్ జరిగేలా కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్‌లు, ఎన్నికల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఆగమాగం కావద్దు, మోసపోయి గోస పడొద్దు

### బిఆర్ఎస్ అభ్యర్థి కూసుకుంట్ల

**మర్రిగూడ, 21నవంబర్, ప్రభాతవార్త:** ఆగమాగం కావద్దు, మోసపోయి గోస పడొద్దు పదే పదే పార్టీలు మారుతున్న ప్రజా ప్రతినిధులను ఎన్నుకుంటే అభివృద్ధి శూన్యమని మునుగోడు బిఆర్ఎస్ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి అన్నారు. మంగళవారం నారాయణ పురం లచ్చమ్మగూడెం గ్రామంలో ప్రచారంలో భాగంగా ఆయన ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. ఈ ప్రాంతానికి ప్రాజెక్టులు పూర్తి చేస్తానని, పూర్తి స్థాయిలో ఈ ప్రాంత అభివృద్ధి కోసం తనను ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు. కెసిఆర్ పాలనలో రాష్ట్రం ,నియోజకవర్గంలోని గ్రామాలు ఎంతో అభివృద్ధి చెందాయని, పేద ప్రజలకు సంక్షేమ పథకాలు అందించిన ఘనత కెసిఆర్‌కె దక్కిందని అన్నారు. మరోసారి కెసిఆర్‌ను ముఖ్యమంత్రిని చేయాలని, కారుగుర్తుకు ఓటు వేసి బిఆర్ఎస్ పార్టీని గెలిపించాలని కోరారు. అనంతరం పాల్వాయి స్రవంతి మాట్లాడుతూ 2018 సంవత్సరంలో కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి మునుగోడు నియోజకవర్గంలో ఏ ఒక్క గ్రామంలో అభివృద్ధి పనులు చేయలేదని, కనీసం శిలాఫలకాలు వేయలేదని విమర్శించారు. పదవులకోసం తాపత్రయ పడ్డాడేకాని నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయలేదన్నారు. కాంగ్రెస్‌పార్టీ



తెలంగాణలో కతమైందంటూ బిజెపిలో చేరడం, స్వప్రయోజనాలకోసం తిరిగి కాంగ్రెస్‌లో చేరి నియోజకవర్గ ప్రజలను మోసం చేయడానికి పోటీ చేస్తున్న రాజగోపాల్‌రెడ్డిని నమ్మొద్దని అన్నారు. అహర్నిషలు నియోజకవర్గ ప్రజల బాగోగులు చూసే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డిని గెలిపించి మరోమారు కెసిఆర్‌ను సిఎంగా చేయాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీకి చెందిన సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, ఆయా గ్రామాల ప్రజా ప్రతినిధులు, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వృద్ధురాలి మెడలో నుంచి 4తులాల బంగారు గొలుసు అపహరణ

### నేరేడుచర్ల టౌన్ నవంబర్ 21 ప్రభాతవార్త



నేరేడుచర్ల పట్టణంలోని జనగబాయి రోడ్డులో నివసిస్తున్న రాయి సైదమ్మ మెడలో ఉంచి ఓ అగంతకుడు 4తులాల బంగారు గోలు సు అపహరించాడు. బాధితురాలు సైదమ్మ తెలిపిన వివరాల ఇలా ఉన్నాయి. మంగళవారం రాత్రి మరో వృద్ధురాలుతో కలిసి తాను ఇంటి ముందు ఉన్నానని ఆసమయంలో ఓ అగంతకుడు వచ్చి ద్విచక్ర వాహనాన్ని కొద్దిదూరంలో ఆపి తమ వద్దకు వచ్చాడని తెలిపింది. ఆ సమయంలో అతను వంద రూపాయల నోటు పారవేసుకున్నట్లుగా నటించి తనని తీసి ఇవ్వమని అడుగగా తాను కిందకు వంగి తీసిస్తుండగా మెడలో నుంచి 4తులాలు ఉన్న బంగారు గొలుసును, బంగారు బిల్లలను లాక్కెల్లినట్లు తెలిపారు. తాను కేకలు వేసే సరికి ద్విచక్ర వాహనం తీసుకుని పరారయినట్లు తెలిపింది. ఈవిషయంపై పోలీసులకు పిర్యాదు చేసినట్లు తెలిపింది. పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని విచారణ జరిపారు. పిర్యాదు మేరు కేసు నమోదు చేయనున్నట్లు పోలీసులు తెలిపారు.